

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

నెగ్గితే చాలదు
-అంతకుమించి



సంపుటి : 14 సంచిక : 58 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 26-02-2026 పేజీలు :12 వెల :03/-


## వెలిగొండ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్

మార్కాపురం, ఫిబ్రవరి 25



వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇవాళ దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులని పరిశీలించారు.రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలిసి ఫీడర్ కెనాల్‌లో సీఎం చంద్రబాబు తిరిగారు. స్థానికంగా ఏప పంటలు పండిస్తున్నారో అన్నదాతలని అడిగి తెలుసుకున్నారు. లైనింగ్ పనుల గురించి అధికారులతో చర్చించారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిలో వేగం పెంచాలని మార్గనిర్దేశం చేశారు. అలాగే, వెలిగొండ రెండో టన్నెల్‌లో పని చేస్తున్న ఇంజనీర్స్‌తో లైవ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టన్నెల్‌లో లైనింగ్ పనులని లైవ్‌లో పరిశీలించారు. జూన్ 15వ తేదీ నాటికి టన్నెల్‌లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 15వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభిస్తానని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రతి సోమవారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రాజ్యాంగాన్ని ఖననం చేశారు



పశువులు సైతం సిగ్గు పడేలా కాళ్లతో తన్ని పసిపాపతో పాటు భారత రాజ్యాంగాన్ని ఖననం చేశారని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరిశంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీక్షా శిబిరం వద్ద బాధితులతో మాట్లాడుతున్న తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్.-తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్.పశువులు సైతం సిగ్గు పడేలా కాళ్లతో తన్ని పసిపాపతో పాటు భారత రాజ్యాంగాన్ని ఖననం చేశారని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరిశంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కొమ్మెర బాధితులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. బాధితులను పరామర్శించి, వారి ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల దురహంకారంతో ఆధిపత్య పెత్తందారి తనాన్ని కూకటివేళ్లతో పెకలించేందుకు సాహిత్యరంగాన్ని సమాయత్తం చేస్తామన్నారు. కార్యక్రమంలో కవులు వనపట్ల సుబ్బయ్య, ఎదిరెపల్లి కాశన్న, రచయిత రమేశ్‌బాబు, వహీద్‌ఖాన్, కల్వకోలు మద్దిలేటి, పార్థసారథి, క్రాంతి పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి. కుమ్మెర ఘటనలో పసిపాప మరణానికి కారణమైన వారికి కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి డిమాండ్ చేశారు.కుమ్మెర బాధిత కుటంబం చేపట్టిన దీక్షా శిబిరాన్ని వేదిక సభ్యులు బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాఘవాచారి మాట్లాడుతూ కులం కారణంగా అవమానానికి గురైన వారి కోసం పాలకులు, పార్టీల దగ్గర ఏం ఎజెండా ఉందని ప్రశ్నించారు. అణగారిన వర్గాలపై దాడులు చేస్తే ప్రశ్నించే గొంతుకలు వస్తూనే ఉంటాయన్నారు. కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ వెంకట్‌గౌడ్, అచ్చంపేట, కల్వకుర్తి కన్వీనర్లు లక్ష్మీనారాయణ, అశోక్, సభ్యులు శ్రీను, మల్లేశ్ పాల్గొన్నారు.

## విఎస్‌ఆర్ ఏవియేషన్‌తో సంబంధం లేదు



- మీడియాతో లోకేష్

విఎస్‌ఆర్ ఏవియేషన్ సంస్థకు, హెరిటేజ్‌కు ఎటువంటి లావాదేవీలు లేవని మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. బుధవారం అసెంబ్లీ లాబీల్లో తనను కలిసిన విలేకరులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. హెరిటేజ్ ఫిన్ లీస్ సంస్థ 1996లోనే స్థాపించామన్నారు. అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద విఎస్‌ఆర్ ఏవియేషన్ ఫైనాన్స్ తీసుకుందన్నారు. ఆ విఎస్‌ఆర్ ఏవియేషన్స్‌తో హెరిటేజ్‌కు ఎలాంటి లావాదేవీలు లేవన్నారు.

## అమెరికా చెప్పేవనీ అబద్ధాలే -ఇరాన్



వాషింగ్టన్ : టెహ్రాన్ అమెరికాను ఢకొఏట్టగల క్షిపణిలను అభివృద్ధి చేస్తోందని తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలు పచ్చి అబుద్ధాలని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ తోసిపుచ్చింది. ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్, ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, జనవరిలో దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో చనిపోయిన వారి సంఖ్య గురించి వారు ఏమి ఆరోపిస్తున్నారో అదంతా కేవలం పచ్చి అబద్ధాలు. ఆ పెద్ద అబద్దాలనే పదే పదే పునరావృతం చేయడమే పని' అని ట్రంప్‌నుద్దేశించి ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఖై ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## సోనియా గాంధీకి వివాహ ఆహ్వానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25



భట్టి విక్రమార్క మర్యాదపూర్వక భేటీ. హైదరాబాద్‌లో జరగనున్న సూర్య విక్రమాదిత్య వివాహం.ఆశీస్సులు అందించిన కాంగ్రెస్ నాయకత్వం. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, దేశ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చే నెల 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.

## వలస కార్మికుల చట్టం అమలు చేయాలి



ఫార్మసిటీ, ఎస్ఇజెడ్‌లో వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ, తాడి, లంకెలపాలెం ఎస్ఇజెడ్ ప్రాంతాల్లో వలస కార్మికులు నివాసాలు ఉంటున్న షెడ్లను బుధవారం సిఐటియు నేతలు పరిశీలించారు. ఒడిశా, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు తమ కుటుంబాలతో ఏ విధమైన సౌకర్యాలు లేకుండా తడకలు, రేకుల షెడ్లు, గుడారాల్లో ఉన్న పరిస్థితిని చూశారు. వలస కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడీల ఆందోళనలు ఉధృతం

విశాఖపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు





వేతనం పెంచాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో తలపెట్టిన ఆందోళనలు బుధవారమూ కొనసాగాయి. తమ డిమాండ్లను నెరవేర్చేవరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. విశాఖ కలెక్టరేట్ : నగరంలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద రెండో రోజూ వరసగా అంగన్‌వాడీలు రిలే దీక్షలు కొనసాగాయి. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు వారి పోరాటానికి మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీల వేతనాలు పెంచుతున్నట్టు తక్షణం చంద్రబాబు ప్రకటన చేయాలని, లేని పక్షంలో మార్చి రెండో తేదీన చలో విజయవాడ కార్యక్రమం జరిగి తీరుతుందని తెలిపారు.

## ఆటో కార్మికులకు హరీష్ రావు ఆత్మీయ భరోసా



సిద్ధిపేటలో ఆటో కార్మికుల సంక్షేమం కోసం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఏర్పాటు చేసిన ఆటో కోఆపరేటివ్ సంఘం రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తోంది. సిద్ధిపేట అభివృద్ధికి ఆటో కార్మికులే బ్రాండ్ అంబాసిడర్లు అని పేర్కొంటూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు.

## ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యం



భారత్, ఇజ్రాయిల్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. 2023 అక్టోబర్‌లో ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి అనాగరికమంటూ తీవ్రంగా ఖండించారు. గాజాలో ఇజ్రాయిల్ జరుపుతున్న మారణహోమంలో చిన్నారులు మహిళలుసహా 72 వేలమందికిపైగా ప్రాణాలు కోల్పోయినా, దాని గురించి ప్రస్తావించకపోగా, ఇజ్రాయిల్‌కు అండగా ఉంటామని మోడీ చెప్పడం గమనార్హం. రెండు రోజుల అధికార పర్యటన నిమిత్తం బుధవారం టెల్‌అవీవ్ చేరుకున్న ప్రధాని మోడీకి బెన్ గురియన్ విమానాశ్రయంలో రెడ్ కార్పెట్ స్వాగతం లభించింది. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, ఆయన సతీమణి పలికారు. 'మీ బాధను మేం అనుభవిస్తున్నాం. మీ బాధను పంచుకుంటాం. ప్రస్తుతం, భవిష్యత్‌లో కూడా ఇజ్రాయిల్‌పై పూర్తి నమ్మకంతో ధృఢంగా భారత్ నిలుస్తుంది' అని చెప్పారు. 'భారత్ కూడా ఉగ్రవాదంతో బాధను భరించింది.

## అనిల్ అంబానీ నివాసం అటాచ్



ముంబయి : రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి చెందిన ముంబయి నివాసం 'అబోడ్'ను ఇడి అధికారులు అటాచ్ చేశారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. 17 అంతస్తులతో 66 మీటర్ల ఎత్తున్న ఈ విలాసవంతమైన ఇల్లు.. ముంబయిలోని పాలి హిల్ ప్రాంతంలో ఉంది. దీని విలువ సుమారు రూ.3,716 కోట్లు ఉంటుందని అంచనా. అనిల్ గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. రిలయన్స్ కమ్యూనికేషన్స్‌తో సంబంధం ఉన్న కేసులో భాగంగా ఆ ఇంటిని ఇడి అటాచ్ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు అటాచ్ చేసిన ఆస్తుల విలువ దాదాపు రూ.15,700 కోట్లకు చేరుకుంది. మరోవైపు.. ఈ నెల 26న విచారణకు హాజరు కావాల్సిందిగా అనిల్ అంబానీకి ఇడి సమన్లు జారీ చేసింది. 2025 ఆగస్టులో ఒకసారి ఆయన ఇడి విచారణకు హాజరయ్యారు. దేశం విడిచి వెళ్లనని ఇటీవల సుప్రీంకోర్టుకు తెలిపారు.దేశీయ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితులతో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు.

## ఎఐకు టిసిఎస్ భయపడదు

సిఇఒ కృతివాసన్



న్యూఢిల్లీ : కృత్రిమ మేధ (ఎఐ) సాంకేతికతకు దిగ్గజ ఐటి సంస్థ టిసిఎస్ భయపడదని ఆ సంస్థ సిఇఒ కృతివాసన్ పేర్కొన్నారు. బుధవారం సంస్థ వార్షిక ఈవెంట్‌లో మాట్లాడిన ఆయన.. ఎఐ టూల్స్ వినియోగంతో స్వీయ ఆదాయం తగ్గినా ఫర్వాలేదన్నారు. వీటిని ఉపయోగించాలని సిబ్బందిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.తమ ఉద్యోగులు కూడా కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి అవకాశాలను నూతన సాంకేతికత దెబ్బతీస్తుందనే విషయంపై సంస్థ భయపడదన్నారు.

## చిన్నారి పునర్విక కైద్యం కోసం పి ఎం సహాయ నిధి రూ. 50 లక్షలు మంజూరు చేయించా

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణం బొమ్మల సత్రం లోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ కార్యాలయంలో ఇటీవల నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిర్వహించిన ప్రజా దర్బార్‌లో చిన్నారి పునర్విక తల్లితండ్రులు తమ కుమార్తె అరుదైన వ్యాధితో బాధపడుతుందని, వైద్యం కోసం సహాయం కోరుతూ నా దృష్టికి తీసుకువచ్చారనీ, వారి ఆవేదనను విని వెంటనే స్పందించి, పునర్వికకు అవసరమైన వైద్య సహాయం తప్పకుండా అందిస్తామని భరోసా ఇచ్చారు, నా ప్రయత్నాల ఫలితంగా పునర్విక చికిత్స కోసం ప్రధాని సహాయ నిధి (పి ఎం రిలీఫ్ ఫండ్) నుంచి రూ.50 లక్షల ఆర్థిక సహాయం మంజూరైందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం అన్నారు. ఇది పునర్విక కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చే విషయమని, ఈ సహాయం సాధ్యమయ్యేలా సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా కేంద్ర వైద్యశాఖ మంత్రి జేపీ నడ్డాకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం నా మొదటి బాధ్యత అంటూ చిన్నారి పునర్విక త్వరగా కోలుకుని ఆరోగ్యంగా జీవించాలనే ఆకాంక్షతో, ఆమె కుటుంబానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు.

## మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో సెనగ లుకొనుగోలు ప్రారంభం

దొర్నిపాడు ఫిబ్రవరి 25 పల్లె వెలుగు న్యూస్



ఆర్లగడ్డ మార్కెట్ యార్డ్ నందు మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో సెనగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి నీ ప్రమీల తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూశనగ మద్దతు ధర రూ 5875/- తో కొనుగోలు ను ప్రభుత్వం మద్దతు ధరతో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు ప్రారంభించడం జరిగింది అని తెలిపారు.శనగ పంట వేసి పంట నమోదు చేసుకున్న రైతులు వారి రైతు సేవ కేంద్రం లోని సిబ్బంది ద్వారా జవీ ఖజూజూ లో రిజిస్ట్రేషన్ చేసుకొని మార్కెట్ యార్డ్, ఆళ్లగడ్డ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో పంటను అమ్ముకోగలరని తెలిపారు.మండలం లోని శనగ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అలాగే ఇంకా ఎవరైనా రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య ను పొందక పోతే త్వరగా రైతు సేవ కేంద్రం లో సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోగలరని తెలిపారు.

## నంద్యాల కమిషనర్‌ను కలవాలంటే కష్టమే.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలో మున్సిపల్ కమిషనర్‌ను ప్రత్యక్షంగా కలవడం ప్రజలకు చాలా కష్టంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలు తమ సమస్యలను వివరించేందుకు కార్యాలయానికి వచ్చే సాధారణ ప్రజలకు నంద్యాల మున్సిపల్ కమిషనర్ తో తమ సమస్యలు చెప్పుకోవడానికి కూడా అవకాశం దక్కడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి చెందిన పలువురు ప్రజలు తమ వ్యక్తిగత మరియు ప్రాంతీయ సమస్యలను తెలియజేయాలనే ఉద్దేశంతో మున్సిపల్ కార్యాలయానికి వస్తున్నారు. అయితే కమిషనర్‌ను కలవడానికి అనుమతి కోరితే, "సార్‌కు టైమ్ లేదు", "ఇప్పుడు బిజీగా ఉన్నారు", "తర్వాత రండి" అని అటెండర్లు చెప్పడం సాధారణంగా మారిందని వారు వాపోతున్నారు. దీంతో దూరప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లల తల్లులు సాధారణ ప్రజలు గంటల తరబడి ఎదురుచూసి చివరకు నిరుత్సాహముతో వెనుదిరగాల్సి వస్తోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను వినాల్సిన బాధ్యత ఉన్న అధికారి అందుబాటులో లేకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు అనుకూలం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రతిరోజు ఒక నిర్దిష్ట సమయాన్ని ప్రజల కోసం కేటాయించి, ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రజలను కలవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా మున్సిపల్ కార్యాలయంలో స్పష్టమైన విధానాన్ని అమలు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రజల సమస్యలు విని వెంటనే పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిద్రమత్తు వదలగొట్టేందుకు 'స్టాప్ -వాష్ అండ్ గో'

రోడ్డు ప్రమాదాల నివారణకు కర్నూలు పోలీసుల వినూత్న చర్యలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు వాహనదారులను అప్రమత్తం చేస్తూ 'స్టాప్ – వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. హైవేలపై ముమ్మర తనిఖీలు జిల్లాలోని ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ల పరిధిలోని జాతీయ రహదారులపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. లారీలు, ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, కార్లు, మినీ వ్యాన్లు మరియు బొలెరో వాహనాలను నిలిపి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రైవర్ల నిద్రమత్తును వదిలించేలా వారి ముఖాలను నీళ్లతో



కడిగించి, టీ లేదా నీరు అందించి పంపిస్తున్నారు. భద్రతపై అవగాహన కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా, డ్రైవర్లకు రహదారి భద్రతపై పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రధానంగా: వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అతివేగంగా వాహనాలను నడపకూడదని హెచ్చరిస్తున్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని



డ్రైవర్లకు సూచిస్తున్నారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు. ప్రమాదాల రహిత జిల్లాగా మార్చడమే తమ ధ్యేయమని, డ్రైవర్లు అప్రమత్తంగా ఉంటేనే వేల మంది ప్రాణాలు సురక్షితంగా ఉంటాయని జిల్లా పోలీస్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. రాత్రి వేళల్లో ప్రయాణించే వారు తప్పనిసరిగా తగిన విశ్రాంతి తీసుకోవాలని, అలసటగా అనిపిస్తే వాహనాన్ని పక్కన నిలిపి విశ్రాంతి తీసుకోవాలని పోలీసులు కోరారు.

# కలెక్టర్ ఆదేశాలతో పాల కేంద్రాలను తనిఖీ చేసిన ఏడి వెంకటేశ్వర్లు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 25:

బండి ఆత్మకూరు మండలంలోని పలు పాల కేంద్రాలను వెలుగోడు సబ్ డివిజన్ పశుసంవర్ధక శాఖ ఏడి ఆకుల వెంకటేశ్వర్లు బుధవారం తనిఖీ చేశారు. మూడు రోజుల క్రితం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లో కల్తీ పాలు తాగి చాలామంది వ్యక్తులు అనారోగ్యానికి గురి అయ్యారు. కల్తీ పాలను సేవించడం వల్ల చాలామంది పొత్తికడుపు నొప్పి మూత్రపిండాల వ్యాధులకు గురి కావడమే కాకుండా, వీరి రక్తంలో యూరియా క్రియాటిన్ అధికంగా ఉన్నట్లుగా నిర్ధారించారు. దీనితో ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని వెంటనే ఈ విషయంపై చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ పశుసంవర్ధక శాఖ అధికారులకు ఆదేశాలకు జారీ చేశారు. పాల



కేంద్రాలను పరిశీలించి తనిఖీలు చేపట్టి వెంటనే నివేదికలు పంపాలని కూడా కలెక్టర్ ఆదేశించడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఏడి వెంకటేశ్వర్లు భోజనం, పెద్ద దేవలాపురం గ్రామాలలోని పాల కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేపట్టారు. పాలలో వెన్న శాతాన్ని గురించి బిట్టో మీటర్ ద్వారా ఏడి వెంకటేశ్వర్లు స్వయంగా పరిశీలించారు. వినియోగదారులకు నిర్వాహకులు



పాలు విక్రయించే పరిస్థితులలో అక్రమ పద్ధతులను అవలంబించరాదని, ప్రజలను మోసగించి కల్తీ పాలను తయారు చేసే అమ్మితే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఏడి హెచ్చరించారు . తర్వాత పెద్దదేవలాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. ఆ శాఖకు సంబంధించిన వివిధ రికార్డులను ఆయన పరిశీలించారు. రైతు సేవా కేంద్రంలో పశుసంవర్ధక సహాయకురాలు జయశ్రీ కూడా ఉన్నారు.

# కల్తీ పాలు తాగడంవల్ల అనారోగ్యాలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 25:

కల్తీ పాలను తాగడం వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురి అవుతారని వెలుగోడు సబ్ డివిజన్ పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆకుల వెంకటేశ్వర్లు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రాంతంలో మూడు రోజుల క్రితం కల్తీ పాలు తాగి చాలామంది వ్యక్తులు అస్వస్థతకు గురై అనారోగ్యాల పాలయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండలంలో పలు పాల కేంద్రాలను ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లాభాలు ఆర్జించడం కోసం కొంతమంది వ్యక్తులు పాలలో కల్తీ మందులు అమ్మి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే అటువంటి వారిని గుర్తించి కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా డిటర్జెంట్ కాస్టిక్ సోడా హైడ్రోజన్ వంటి హానికరమైన రసాయనాలను పాలలో కలిపి అమ్మడం వల్ల కాలేయం మూతపిండ వ్యాధులు గ్యాస్ట్రో ఎంతరైటిస్ మరియు వాంతులు



వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీయడమే కాకుండా కొన్నిసార్లు మరణాలు కూడా సంభవిస్తాయని అన్నారు. పాలలో కల్తీలను గురించి ఏడి మాట్లాడుతూ, పాలలో అధికంగా నీరు కలిపినట్లు అయితే ఒక ఏటవాలు ఉపరితలంపై ఒక చుక్క పాలు వేస్తే స్వచ్ఛమైన పాలు అయితే తెల్లటి గీతను వదులుతూ ప్రవహిస్తాయని అన్నారు అదే కల్తీ పాలు అయితే ఎలాంటి గుర్తు లేకుండా వేగంగా కిందికి జారిపోతాయని అన్నారు. పాలను చిన్న సీసాలో తీసుకొని బాగా కుదిపితే నురుగు ఎక్కువగా వస్తే డిటర్జెంట్ కల్తీ ఉన్నట్లుగా గుర్తించాలని అన్నారు. పాలలో యూరియా ఉంటే ఆ మిశ్రమం ఎరుపు రంగులోకి మారుతుందని పాలలో కొద్దిగా పసుపు కలిపితే ఆ పాలు ఎరుపు రంగులోకి మారితే బోరిక్ యాసిడ్ కలిపినట్లుగా నిర్ణయించుకోవాలన్నారు. కల్తీ పాలు సాధారణ పాలకంటే తెల్లగా చిక్కగా ఉండటంతో పాటు ఎక్కువ నురగతో ఉంటాయని అన్నారు. ఈ పాలను పసిపిల్లలు తాగడం వల్ల జీర్ణకోశ వ్యాధులు ఇతర ఆరోగ్య సమస్యలకు దారి తీస్తాయని ఏడి వెంకటేశ్వర్లు వివరించారు. ప్రజలు పాల కేంద్రాల వద్ద, ప్రైవేట్ వ్యక్తుల వద్ద పాలు తీసుకునే ముందు జాగ్రత్తలు పాటించి, కల్తీ లేని పాలను తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.

# ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న శాంతిపురం అస్రర్ మలుపు

ఆర్ & బి నిర్లక్ష్యానికి మరో నిదర్శనం!

పోరుమామిళ్ల ఫిబ్రవరి 25( పల్లె వెలుగు)

కడపవిజయవాడ ప్రధాన రహదారిపై, పోరుమామిళ్లకొమరోలు మార్గమధ్యంలో శాంతిపురం అస్రర్ సమీపంలోని మలుపు ప్రస్తుతం మృత్యు మలుపుగా మారుతోంది. రోడ్డుకు ఇరువైపులా విపరీతంగా పెరిగిన కంపచెట్ల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. ఈ మార్గంలో నిత్యం వాహన రాకపోకలు సాగుతున్నప్పటికీ, రహదారి భద్రతపై (ఆర్ అండ్ బి) శాఖ చూపుతున్న నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లుగా మారింది. మలుపు వద్ద యూ-టర్న్ ఉందని తెలియజేసే సూచిక బోర్డులు, బాణపు గుర్తులు ఉన్న హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, అవి కంపచెట్ల మధ్య పూర్తిగా మరుగున పడిపోయి




వాహనదారులకు స్పష్టంగా కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో మలుపు ముందే హెచ్చరిక లేకుండా వాహనాలు రావడం ప్రమాదాలకు కారణమవుతోంది. ఇదే ప్రాంతంలో గతంలో ఓ తండ్రి తన కుమార్తెను కలవడానికి వస్తూ ఇదే మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ప్రమాదం జరిగిన ప్రతిసారి "హెల్మెట్ లేదు, ఓవర్ స్పీడ్" అబ్జర్వేషన్ మిర్రర్స్ లేనందువలన అంటూ



మృతులపైనే నిందలు వేయడం సరికాదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్వహణ కూడా ప్రభుత్వ శాఖ బాధ్యతేనని గుర్తించాలని వారు స్పష్టం చేస్తున్నారు. ఇరువైపులా ఉన్న కంపచెట్లను వెంటనే తొలగించి, యూ-టర్న్ సూచిక బోర్డులు, బాణపు గుర్తులు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# నంద్యాల టౌన్‌లో గంజాయి అక్రమ రవాణా. ఇద్దరు అరెస్ట్, 2 కిలోల గంజాయి స్వాధీనం

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము గాంజా మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనలో భాగముగా ప్రతిష్టాత్మకముగా చేపట్టిన ఆపరేషన్ "వజ్ర ప్రహార్" అను కార్యక్రమములో భాగముగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, నంద్యాల ఎఫ్ డి పి ఓ ఎం.జావళి ఐపీఎస్ పర్యవేక్షణలో, నంద్యాల జిల్లా, నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ రెడ్డి, వారి సిబ్బంది కలిసి, విశ్వసనీయ సమాచారం ఆధారంగా నంద్యాల టౌన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులు అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించి, వారిని అరెస్టు చేసి, వారి నుండి సుమారు 2 కేజి ల గంజాయిని మరియు రెండు సెల్ ఫోన్ లను స్వాధీనము చేసుకోడమయినది. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి ఉంచాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, నంద్యాల ఎస్ డి పి ఓ ఎం.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ పర్యవేక్షణలో 24.02.2026 తేదీ సాయంత్రం 17.00 గంటలకు నంద్యాల టౌన్ జగజ్జనని నగర్, చెరువుకట్ట , మల్లెలమ్మ గుడి వెనుక ప్రాంతంలో దాడి నిర్వహించగా దాసరి కళ్యాణ్ (22 సం.), వెంకటేశ్వర్లు, నివాసం: బైటిపేట, ప్రస్తుతం



నందమూరి నగర్, నంద్యాల మండలం మాందాపురం మనోహర్ (23 సం.), లేట్ నరసింహుడు, నివాసం: బైటిపేట, నంద్యాల అను వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు 2 కిలోల గంజాయి మరియు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడమైనది. వారి ఇద్దరిలో ఒకరైన దాసరి కళ్యాణ్ పై గతంలో సారాయి కేసు కూడా వున్నాయి అని తెలిపారు. గత కొద్ది రోజుల క్రితము నుండి వారు మద్యం త్రాగడము మరియు గంజాయి ఇతర చెడు అలవాట్లకు లోనై, జల్సాలు చేస్తూ, గంజాయి సేవిస్తూ తిరుగుతూ ఉండేవారు. ఆ క్రమములో వారు అప్పుడప్పుడు గంజాయి కోసం వైజాగ్ దగ్గర గల అరకుకు వెళ్ళి అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గంజాయి కేజీ 4 వేల రూపాయలకు కొనుగోలు చేసి నంద్యాలకు తెచ్చుకొని వారు ఇద్దరు సమానముగా గంజాయి పంచుకొని, ఇక్కడ 10 గ్రాముల ప్రకారము చిన్న చిన్న ప్యాకెట్స్ గా తయారు చేసి, 100 గ్రాముల ప్యాకెట్ సుమారు 2000/- రూపాయల చొప్పున అధిక లాభము వచ్చేలా నంద్యాల టౌన్ లో కాలేజీ విద్యార్థులకు, సాధువులకు మరియు నంద్యాల టౌన్ లో అక్కడక్కడ గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు అమ్ముకొని సొమ్ము చేసుకొంటున్నారు. గంజాయి విక్రయాన్ని అడ్డుకుని నిందితులను పక్క సమాచారంతో పట్టుకున్న నంద్యాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ జి. సుధాకర్ రెడ్డిని, వారి సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు, విద్యార్థులకి పోలీసుల శాఖ తరుపున సందేశం: గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం, నిల్వ, రవాణా మరియు విక్రయం చట్టవిరుద్ధం. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయి. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. ఇంటర్, డిగ్రీ మరియు ఇంజనీరింగ్ కాలేజ్ ల యాజమాన్యాలు వారి వారి విద్యార్థులకి తరచుగా మత్తు పదార్థాల పట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలి. "మాదకద్రవ్య రహిత సమాజం కోసం పోలీసులతో కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు."

# రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ నగదు రహిత వైద్య సహాయం పీఎం రాహత్ పథకాన్ని విస్తృతంగా వినియోగించాలి

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రవాణాశాఖ అధికారి, మునిసిపల్ కమిషనర్లు, రోడ్లు మరియు భవనాలు శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులను సూచించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ, నగదు రహిత వైద్య చికిత్స అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి ఎం రహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా రవాణాశాఖ అధికారి, మునిసిపల్ కమిషనర్లు, రోడ్లు మరియు భవనాలు శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన తొలి 7



రోజుల్లో ఒక్కొక్కరికి గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందించబడుతుందని కలెక్టర్ తెలిపారు. పోలీసుల ధృవీకరణ అనంతరం సాధారణ గాయాల కేసుల్లో 24 గంటల పాటు, తీవ్ర గాయాల కేసుల్లో 48 గంటల పాటు స్థిరీకరణ వైద్య సేవలు అందించబడతాయని వివరించారు. ఈ పథకం కింద ఆసుపత్రులకు చెల్లింపులు మోటారు వాహన ప్రమాద నిధి ద్వారా చేయబడతాయి. ప్రమాదానికి కారణమైన వాహనం బీమా చేయబడినట్లయితే బీమా సంస్థలు వ్యయాన్ని భరిస్తాయి. బీమా చేయని వాహనాల సందర్భంలో, భారత ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల ద్వారా ఖర్చును భరిస్తుందని తెలిపారు. ఈ పథకం ప్రజలకు అత్యంత ప్రయోజనకరమని, రోడ్డు ప్రమాదాల అనంతరం బాధితులకు ఆలస్యం లేకుండా వైద్య సహాయం అందించడంలో ఇది కీలకంగా పనిచేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి పథకం గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే ప్రాణ నష్టాన్ని తగ్గించడంలో అన్ని శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.

# సునీల్ నాయక్ హక్కులను కాల రాస్తే ఉపేక్షించేది లేదు

**ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మండిపాటు.**

**గిరిజనుడిగా పుట్టడమే సునీల్ నాయక్ ఐపీఎస్ చేసిన నేరమా.??**

**గిరిజరులు ఉన్నత స్థానాల్లో ఉంటే జీర్ణించుకోలేరా..??**

**సునీల్ నాయక్ ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి..**

**పల్లె వెలుగు నంద్యాల.**

గిరిజన ఐపీఎస్ సునీల్ నాయక్పై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా ఆయనకు గల రాజ్యాంగబద్ధ హక్కులను కూటమి ప్రభుత్వం కాలరా స్తోందని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మండిపడ్డారు. అందుకోసం సీఎం చంద్రబాబు ఏకంగా బిహార్ ముఖ్య మంత్రి నితీశ్ కుమార్తో మాట్లాడి మరీ ఒత్తిడి తేవడం పట్ల బుధవారం ఆయన ఒక ప్రకటన లో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు నాయక్



మాట్లాడుతూ ఒక గిరిజన జాతిలో ఐపీఎస్ అధికారిగా పుట్టడమే సునీల్ నాయక్ చేసిన నేరమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉన్నత స్థానాల్లో గిరిజనుడు నివసించే హక్కు లేదా అన్నారు. ఒక ఐపీఎస్ అధికారిని టార్చర్ పెడుతూ మానసికంగా వారి తల్లిని అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతి లేకుండా గోడదూకి సునీల్ కుమార్ ఇంట్లోకి ప్రవేశించి ఆయనను కిడ్నాప్ చేసేందుకు యత్నించిన ఎస్పీ దామోదర్ తోపాటు ఇతర ఏపీ పోలీసులపై బిహార్ పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆన్లైన్ విధానం లో ఆయన చేసిన ఫిర్యాదుపై బిహార్ పోలీసులు కేసు నమోదుకు సిద్ధమవుతున్నారని తెలిసి చంద్రబాబు రంగంలోకి దిగారని రాజు నాయక్ చెప్పారు. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్కుమా ర్ తో మాట్లాడి ఏపీ పోలీసులపై కేసు నమోదు కాకుండా ఒత్తిడి చేశారని విమర్శించారు. అం దుకే సునీల్ నాయక్ ఐపీఎస్ ఫిర్యాదుపై బిహార్ పోలీసులు ఇంకా కేసు నమోదు చేయకుండా జాప్యం చేయడం ఎంతవరకు సమంజసం ఉన్నారు.. చంద్రబాబు సామాజి కవర్గానికి చెందిన ఎస్పీ దామోదర్, ఆయన బృందం గిరిజన ఐపీఎస్ సునీలా నా యక్పై అత్యంత అగౌరవంగా, అవమానకరం గా వ్యవహరించిందని మండిపడ్డారు. వారిపై తక్షణమే చర్యలు తీసుకొని గిరిజనుడైన సునీల్ నాయక్ కి క్షమాపణ చెప్పాలన్నారు.

# జల్సాలకు అలవాటు పడి మోటార్ సైకిల్ దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్

**05 మోటర్ సైకిల్లు స్వాధీనం... వాటి విలువ సుమారు1,80,000 రూపాయలు..**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల మూడవ పట్టణ పోలీస్ అధికారులకు రాబడిన సమాచారం మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ నాగేంద్రప్రసాద్ మరియు సిబ్బంది సహాయంతో బొమ్మలసత్రం రామలింగారెడ్డి డిగ్రీ



కాలేజీ దగ్గర మదర్ వలి అనే వ్యక్తి అనుమానస్పదంగా తిరుగుతు ఉంటే అతని పట్టుకుని విచారించగా ఈ మధ్యకాలంలో పనికి పోతే వచ్చే డబ్బులు సరిపోక జల్సాల కోసము నేను బైక్ దొంగతనం చేసినాని ఒప్పుకోవడం జరిగింది. అతని దగ్గర నుంచి దొంగిలించబడిన 5 మోటార్ సైకిల్ లను రికవరీ చేయడం జరిగింది. ఈ బైకుల్లో మూడు 3టౌన్ పరిధిలో సంబంధించినవి రెండు తాలూకా పరిధిలో దొంగిలించబడినవిగా గుర్తించి రికవరీ చేయడం జరిగింది. వీటి మొత్తం విలువ సుమారుగా1,80,000 ఉంటుందని అంచనా. అనంతరం తదుపరిచర్య నిమిత్తం ముద్దాయిని జుడిషియల్ రిమాండ్ పంపడమైనది.

# 2026-27 సంవత్సరానికి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ

**జిల్లా కలెక్టర్ & జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రాజకుమారి గణియా**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

2026 –27 సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ జి. రాజకుమారి బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో అందజేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశంలో ఆమోదం పొందిన మొత్తం 508 మంది పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న మిగిలిన పాత్రికేయుల అర్హతలను పరిశీలించి, తదుపరి కమిటీ సమావేశంలో వారికి కూడా మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. మొదటి జాబితాలో ఆమోదం పొందిన పాత్రికేయులు సంబంధిత డీఐపీఆర్ఓ కార్యాలయం నుండి తమ అక్రిడిటేషన్ కార్డులను స్వీకరించి, ప్రభుత్వం కల్పించిన ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐపీఆర్ఓ, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దొర్నిపాడు సబ్ పోస్ట్ ఆఫీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సూపరిండెంట్

**దొర్నిపాడుఫిబ్రవరి 25 పల్లె వెలుగు న్యూస్**



మండల కేంద్రమైన దొర్నిపాడుపోస్ట్ ఆఫీస్ ను బుధవారం నంద్యాల పోస్టల్ సూపరిండెంట్ అప్పలస్వామి రోజువారి వివరాల కుసంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు,ఆయన మాట్లాడుతు దొర్నిపాడు ఎస్ఓ పరిధిలోని అన్ని బ్రాంచి పోస్ట్ ఆఫీస్ లో నిర్దేశించిన లక్ష్యాలను మార్చి నెల ఆఖరిలోగా పూర్తి చేసేందుకు సరియైన సూచనలు చేశారు ,అనంతరం ఆళ్లగడ్డ పోస్టల్ ఇన్స్పెక్టర్ రామనాథ్ మాట్లాడుతూ తపాలా జీవిత బీమా ను 90% పైగా పూర్తయిందని ఇంకా కొత్త అకౌంట్లసేకరణ జరుగుతున్నాయన్నారు, వీలైనంతత్వరగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు ,ఈ కార్యక్రమంలో గణేష్ ,భాస్కరరావు మహేంద్ర, యూసఫ్ పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యానికి చేరువలో ఏకీకృత సర్వే

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 25 :**



అర్హత కలిగిన పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేయాలన్న లక్ష్యంతో ప్రారంభమైన ఏకీకృత కుటుంబ సమగ్ర సర్వే లక్ష్యానికి చేరువలో ఉంది. 2025 డిసెంబర్ నెల 14వ తేదీన ఈ ఏకీకృత సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. సర్వేకు సంబంధించి సాఫ్ట్వేర్ సిస్టం అప్లోడ్ అయ్యేందుకు 20 రోజుల జాతకం ఏర్పడడంతో జనవరి నెలలో సర్వే ప్రారంభమైంది. బండి ఆత్మకూరు మండలంలో దాదాపు 245 క్లస్టర్లు ఉండగా 16, వేల 40 ఇల్లు ఉన్నాయి. వీటిలో 14098 ఇళ్లకు సంబంధించి సర్వే పూర్తి అయింది. 1942 ఇళ్లకు సర్వే పూర్తి చేయాల్సి ఉంది. జి లింగాపురంలో 425 ఈర్లపాడులో 247, బండి ఆత్మకూరు ఒకటి సచివాలయంలో 232 ఇళ్లకు సంబంధించి సర్వే చేయాల్సి ఉంది. ఇప్పటికే మండలంలో 88% సర్వే పూర్తికాగా 12 శాతం అసంపూర్తిగా ఉంది. ఏకీకృత సర్వేలో రాష్ట్రంలోనే నంద్యాల జిల్లా టాప్ టూ లో ఉండగా, బండి ఆత్మకూరు మండలం 13వ స్థానంలో ఉందని తెలుస్తోంది. ఏకీకృత సర్వే నిర్వహణలో సచివాలయ సిబ్బంది పడుతున్న ఇబ్బందులు చాలా ఉన్నాయి. సిస్టం పనిచేయక గంటలు తరబడి కుటుంబాల ఇళ్ల వద్దే సిబ్బంది తీస్తే వేసి కూర్చోవాల్సిన పరిస్థితులు కూడా నెలకొని ఉన్నాయి. ఒక్కో ఇంటి వద్ద సర్వే నిర్వహించేందుకు దాదాపు అరగంట సమయం పడుతూ ఉంది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం సర్వే పూర్తి కాకపోవడంతో ఒకటికి రెండుసార్లు అధికారులు సర్వే విధానాన్ని పొడిగించారు. ఈ విషయంలో సచివాలయ సిబ్బంది అధికారుల నుండి చివాట్లు తినాల్సి వచ్చింది. ఫిబ్రవరి 28 నాటికి సర్వే పూర్తి చేయాలని అధికారులు కంకణం కట్టుకొని పనిచేస్తున్నారు.

# విద్యుత్ విభాగం సహకారంతో విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ

ఎలక్ట్రానిక్స్ కోర్సులో భాగంగా సబ్ స్టేషన్ సందర్శన



పోరుమామిళ్ల ఫిబ్రవరి 25 (పల్లె వెలుగు )

పారిశ్రామిక సందర్శన. ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోరుమామిళ్ల లో చదివే తొమ్మిదవ,పదవ తరగతి విద్యార్థినీ,విద్యార్థుల ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ కోర్సు లో భాగంగా పాఠశాల ఎఫ్.ఏ.సి హెచ్ ఎం ఇబ్రహీం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డి.ఇ.ఇ ఐ.రవి చంద్ర శేఖర్ , ఏ.ఇ.ఇ కె.వెంకట మహేష్ అనుమతి తో పోరుమామిళ్ల పరిధి లోని 33/11 కె.వి సబ్ స్టేషన్ ను 70 మంది విద్యార్థినీ విద్యార్థులు సందర్శించడం జరిగింది.సబ్ స్టేషన్ లోని ట్రాన్స్ఫార్మర్ మరియు ఇతర భాగాల పేర్లు,వాటి పనితీరు, ఉపయోగాల గురించి ఏ.ఇ.ఇ ఎం.చిన్నయ్య చక్కగా వివరించారు.ఈ కార్యక్రమం లో విద్యుత్ కార్యాలయ సిబ్బంది అనుముల రంగస్వామి, సబ్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ ఒకేషనల్ శిక్షకుడు శ్రీనివాసులు,ఉపాధ్యాయులు తిరువీధి జయరాములు,సిద్దిక్,సుజాత,చస్మి పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం ఉపాధిపై విద్యార్థులకు అవగాహన



దొర్నిపాడు ఫిబ్రవరి 25 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలంలోని కేజీబీవీ విద్యార్థులకు మొక్కల పెంపకం ఉపాధి పై విద్యార్థినులకు ఎస్ ఓ జయమణి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ ఒకేషనల్ ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా 6 7 మరియు 8 తరగతి గల విద్యార్థులకు రుద్రవరంలోని అడవి శాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం వాటిపై స్వయం ఉపాధి ఎలా కల్పించుకోవచ్చో వివరించడం జరిగింది, ఈ రంగంపై ఎలా ఎదగవచ్చు స్వయంగా చూపిస్తూ వివరించారు.విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమాదేవి ,వరలక్ష్మి మేడమ్స్ మరియు ఒకేషనల్ మేడమ్స్ సత్యవతి, కళావతి పాల్గొన్నారు.

# దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధూపదీప పూజా సామాగ్రి పంపిణీ

సిరివెళ్ల (పల్లె వెలుగు)



శిరివెళ్ల మండల పరిధిలోని పలు హిందూ దేవాలయాలను గుర్తించి దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం ధూప దీపం వెలగాలన్న సదుద్దేశంతో దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఏ నాగమల్లేశ్వరారెడ్డి ధూప దీప పూజా సామాగ్రిని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగ మల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి దాతల సహకారంతో ఆంధ్రప్రదేశ్లో ఐదువేల దేవాలయాలకు దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దూప దీప పూజా సామాగ్రిని అందించడం జరుగుతున్నదన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగానే ఈమాసంలో కూడా దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిరివెళ్ల మండలంలోని కొన్ని దేవాలయాలకు ధూపదీప నైవేద్యాలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. గత ఏడు సంవత్సరాలు నుండి సుమారు 5000 దేవాలయాలకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గత సంవత్సరం శిరివెళ్ల మండలంలో దాదాపుగా 70 దేవాలయాలకు కార్తీకమాస సందర్భంగా ధూపదీప పూజా సామాగ్రి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ భాషా

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.





రోడ్డు ప్రమాదాల నియంత్రణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల పట్టణ కేంద్రంలోని పలు ప్రాంతాలలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ భాషా ఆధ్వర్యంలో ప్రస్తుతం గా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గారు నూనెపల్లి, బొమ్మలసత్రం మరియు హైవేలలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హైవేలలో ప్రయాణించే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఇది మీ యొక్క భద్రత కొరకేనని గుర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదం వల్లనే జరుగుతున్నాయని కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు మోటార్ సైకిల్ పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి.మద్యం సేవించి వాహనాలు నడపరాదు .మోటార్ సైకిల్ పై త్రిబుల్ రైడింగ్ చేయరాదు. అతివేగంగా వాహనాలు నడపరాదు. మైనర్లు వాహనాలు నడపరాదని ,ఆటోలలో పరిమితికి మించి సరుకులను ప్రయాణికులను చేరవేయరాదు అన్నారు. పై నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరాలని ఆకాంక్షించారు.

# ఆక్రమణకు గురైన స్థలాలను టీడీపీ ప్రభుత్వం వెనక్కి తీసుకొచ్చింది

గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 25





ఎస్ ఎస్ వి కాలేజీ లేఔట్ అక్రమంగా కబ్జాకు గురైన పార్కు స్థలం ,టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విష్ణువర్ధన్ రెడ్డి మరి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు.మాజీ వైస్ చైర్మన్ రామాంజనేయులు.సింగిల్ విండో డైరెక్టర్ రేమట వెంకటేష్.సుజన్.కౌన్సిలర్లు.షా ~వలి.బుడ్డంగల్లి.సురేష్.గుర్తించి ప్రజల కోసం.కాలనీ వంటి ప్రాంతాల్లో వైసీపీ నేతలు ఆక్రమించిన స్థలాలను టీడీపీ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.ఎర్రగుంట్ల రోడ్డులో 1992 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇల్లు లేని పేదల కోసం ఒక్కొక్కరికి 2.5 సెంట్ల స్థలాలను కేటాయించింది.ఆ లేఔట్లో ప్రజల వినియోగార్థం ప్రత్యేకంగా పార్కు కోసం కూడా ఖాళీ స్థలాన్ని ఉంచారు. కాలక్రమేణా ఆ ప్రదేశం మొత్తం కంపచెట్లు పెరిగి నిర్లక్ష్యంగా మారింది.2014లో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అప్పటి కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త డి. విష్ణువర్ధన్ రెడ్డి స్వంత నిధులతో ఆ స్థలాన్ని శుభ్రపరచించి టిడిపి నాయకుడు వైస్ చైర్మన్ రామాంజనేయులు తెలియజేశారు మరి తాసిల్దార్ డి. వెంకటేష్ నాయక్. సర్వేర్ బాలు నాయక్.ఇన్చార్జ్ కమిషనర్ కృపాకర్ మేనేజర్ విజయలక్ష్మి. కోడుమూరు సీఐ తబ్రేజ్. ఎస్సై రాజకుల్లయప్ప. బెలగల్ ఎస్సై కోడుమూరు ఎస్సై అక్రమంగా పట్టాలు పొందిన వారిని తొలగించి పార్కు స్థలాన్ని రక్షణ కల్పించారు మరి విష్ణువర్ధన్ రెడ్డి మరియు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# పెండింగ్ మ్యుటేషన్లను గడువులోగా పరిష్కరించండి

ప్రజా సేవల్లో 80% సానుకూలత లక్ష్యం.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.






భూసమస్యలకు సంబంధించి పెండింగ్ మ్యుటేషన్లను గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మండల తాసిల్దార్లకు రెఖీవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అంశాల్లో ప్రభుత్వ ఆదేశాల అమలు, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం, ప్రజా సేవల మెరుగుదల వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. పెండింగ్లో ఉన్న మ్యుటేషన్లను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూ రికార్డుల నమోదు ప్రక్రియను గడువులోగా ముగించాలని స్పష్టం చేశారు. సర్వీస్ లెవల్ అగ్రిమెంట్ (ఎస్ ఎల్ ఏ) గడువులు దాటకుండా ప్రతి దరఖాస్తును సమయపాలనతో పరిష్కరించాలని తెలిపారు. కోటపాడు వంటి గ్రామాల్లో రికార్డుల నమోదులో చోటుచేసుకున్న పొరపాట్లను గమనించిన కలెక్టర్, బాధితులకు తక్షణ న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పట్టాదారు పాస్బుక్కుల పంపిణీలో ఉన్న పెండింగ్ను పూర్తిగా క్లియర్ చేయాలన్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజల సానుకూల భావన ( ప్రిపరేషన్) 80 శాతం పైగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 'హౌసింగ్ ఫర్ ఆల్' పథకం కింద అర్బన్ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల చొప్పున స్థల సర్దుబాటు, కొత్త ఇంటి స్థలాల సేకరణపై సమగ్ర నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పని ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే జాయింట్ కలెక్టర్ లేదా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా సేవలలో పారదర్శకత, వేగం, నాణ్యత ఉండేలా ప్రతి అధికారి కట్టుబడి పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తిక్, డిఆర్ఓ రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ వజ్ర పహార్ కార్యక్రమం ఏర్పాటు

త్రీటౌన్ సబ్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర ప్రసాద్.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.





నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ఆపరేషన్ వజ్ర పహార్ కార్యక్రమం నిర్వహించి అన్ని వసతి గృహాలలో విద్యార్థుల భద్రత, రక్షణ మరియు విద్యార్థులపై మాదకద్రవ్యాల ప్రభావం వాటి వలన కలిగే నష్టాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల పట్టణ కేంద్రంలోని బొమ్మలసత్రం వద్ద గల బాలుర వసతి గృహాన్ని మూడవ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర ప్రసాద్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను సమావేశపరిచి వసతి గృహంలో భద్రతాపరంగా ఉన్న సమస్యలపై విద్యార్థులతో చర్చించడం జరిగింది అనంతరం విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణతో మంచి అలవాట్లతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా మాదకద్రవ్యాలు ప్రభావం వలన కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు సవివరంగా తెలియజేయడంతో పాటు మాదకద్రవ్యాలను కలిగి ఉన్న ,రవాణా చేసిన లేదా విక్రయించిన నేరంగా పరిగణించడం జరుగుతుంది కావున మాదక ద్రవ్యాలకు సంబంధించిన ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసు వారికి గానీ 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

# శ్రీ వెంగమాంబ స్కూల్‌లో ఉత్సాహంగా 22వ వార్షికోత్సవ వేడుకలు





పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు స్కిట్లు, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన

**పోరుమామిళ్ల ఫిబ్రవరి 25 (పల్లె వెలుగు)**

స్థానిక పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వెంగమాంబ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మరియు పాఠశాల 22వ వార్షికోత్సవ వేడుకలు చైర్మన్ గుర్రం పుల్లప నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోరుమామిళ్ల మండల అభివృద్ధి అధికారి ఉపేంద్ర రెడ్డి, ఎస్ఐ హనుమంతు, ఫైర్ స్టేషన్ ఎస్ఐ నసీర్, ఏఈ మహేష్, ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీనివాసులు, హిందీ పండిట్ మరియు కవి బొల్లు రామ్మోహన్, వన్ లెర్న్ రీజినల్ మేనేజర్ విజయ్, హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ రాంబాబు హాజరయ్యారు. అతిథులు పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసమే విజయానికి మూలమని ప్రోత్సహించారు. పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా పదో తరగతిలో అకడమిక్ టాపర్లుగా నిలిచిన ఐదుగురు విద్యార్థులకు మెడల్స్ అందజేసి సత్కరించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులు సబ్జెక్టుల వారీగా ముఖ్యమైన పాఠ్యాంశాలపై స్కిట్లు ప్రదర్శించారు. గణితం, సైన్స్, సామాజిక శాస్త్రం, ఇంగ్లీష్ అంశాలపై రూపొందించిన స్కిట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. చదువుతో పాటు నైతిక విలువలు, పరిశుభ్రత, తల్లిదండ్రుల గౌరవం వంటి అంశాలను ఈ స్కిట్ల ద్వారా స్పష్టంగా తెలియజేశారు. తరువాత విద్యార్థులచే నృత్యాలు, గీతాలు, నాటికలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, సభలో ఉన్న తల్లిదండ్రులు, అతిథులు ఉత్సాహంగా తిలకించారు. విద్యార్థుల ప్రతిభకు చప్పట్లతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ నాగలింగేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

# మహిళల భద్రతకు కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యం







**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25**

నిర్భయ ఫండ్ కింద 'ఇన్‌క్లూజివ్ సిటీస్' ప్రాజెక్టు ప్రారంభం,పైలట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లా ఎంపిక. డీపీఆర్ తయారీపై మార్గదర్శకాలుమహిళలకు సురక్షిత పట్టణ వాతావరణమె లక్ష్యం నేడు, (25.02.2026) మహిళల భద్రత, గౌరవం మరియు బారియర్ ఫ్రీ మొబిలిటీ అనే ప్రాజెక్టు లో భాగంగా కేంద్ర ప్రభుత్వం మహిళా & శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సిబ్బంది, మరియు రాష్ట్ర మహిళా & శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి మరియు డైరెక్టర్ డబ్ల్యూ డి & సి డబ్ల్యూ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు అమలుకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ (వీసీ ) నిర్వహించారు, ఇందులో భాగంగా మహిళలు మరియు బాలికల భద్రతను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిరంతర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో "ఇన్‌క్లూజివ్ సిటీస్ ఫర్ ఉమెన్ అండ్ గర్ల్స్" అనే ప్రత్యేక ప్రాజెక్టును నిర్భయ ఫండ్ క్రింద ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ ప్రాజెక్టు ముఖ్యంగా టైర్–2 మరియు టైర్ –3 పట్టణాల్లో అమలు చేయడానికి రూపొందించారని, దేశవ్యాప్తంగా పది నగరాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు, ఆ పది నగరాల్లో ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా ను ఎంపిక చేసినట్లు వారు తెలియజేసారు. సమావేశంలో ప్రాజెక్టు అమలు విధానం, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీ, వివిధ శాఖల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉన్నత స్థాయి నోడల్ అధికారిని నియమించడం, సంబంధిత శాఖలు మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ, పట్టణ స్థానిక సంస్థలు మరియు రవాణా శాఖ తదితర విభాగాల సమన్వయంతో డీపీఆర్ సిద్ధం చేయాలనీ వివరించారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం అవసరమైన పత్రాలతో కూడిన డీపీఆర్‌ను వీలైనంత త్వరగా సమర్పించాలని సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ములుగు జిల్లాలో మహిళలు మరియు బాలికలకు మరింత సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు సమాన అవకాశాలు కలిగిన పట్టణ వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ టి.ఎస్. దివాకర వీడియో కాన్ఫరెన్స్ లో తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) శ్రీ సంపత్ రావు మరియు జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి ఈ.పి. ప్రేమలత పాల్గొన్నారు.

# ఐటీడీఏ పీవో తాడ్వాయి మండలం బాలికలఆశ్రమ జూనియర్ కళాశాలను సందర్శన





**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25**

ఏటూరునాగారం ఐటీడీఏ పీవో తాడ్వాయి మండలం బాలికలఆశ్రమ జూనియర్ కళాశాలను సందర్శించారు. నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలపై ప్రిన్సిపాల్ మరియు సిబ్బందితో సమీక్షించారు. ఆశ్రమ జూనియర్ కళాశాల, తడ్వాయి మరియు జగ్గన్నపేట లో పరీక్షా ప్యాడ్‌లు, స్టేషనరీ కిట్‌ల అవసరాన్ని గమనించి, తదనుగుణంగా పరీక్షా కేంద్రానికి పరీక్షా ప్యాడ్‌లు, స్టేషనరీ కిట్‌లు మరియు ట్రావెలింగ్ అలవెన్స్‌లను సరఫరా చేశారు.ప్రిన్సిపాల్ మరియు సెంటర్ ఇన్‌ఛార్జ్‌లు మరియు ఏఎన్ఎం లకు విద్యార్థులతో పాటు పరీక్షకు సంబంధించిన ఏవైనా ఆందోళనలు, నిర్జలీకరణం మరియు ఆరోగ్యసమస్యలను పర్యవేక్షించాలనిఆదేశించారు.అంతేకాకుండా, మరమ్మత్తు మరియు గ్రిల్ అవసరాలను అంచనా వేసి, ఈ ప్రాంతంలో కోతుల బెడద కోసం సోలార్ ఫెన్సింగ్‌ను చేపట్టారు. ఐటీడీఏ మరియు డీడీ, టి డబ్ల్యూ కార్యాలయం షెడ్యూల్ ప్రకారం గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల కోసం దాని సజావుగా నిర్వహణను పర్యవేక్షిస్తోంది.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదులలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను అడిగి అక్కడి పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేసి ఇన్విజిలెటర్లకు అందజేసే గదిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ సజావుగా ఉండేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలను కలెక్టర్ చేశారు.




# ఎత్తిపోతల వద్ద సీసీ కెమెరాలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 25:**

రైతు కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎత్తిపోతల పథకాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ మేరకు నీటిపారుదల అభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక ఇంజనీర్ రామకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల కాపీని టెక్నికల్ అసిస్టెంట్ సాంబశివుడు పరమటూరు ఎత్తిపోతల నీటి పథకాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు బుధవారం సాయంత్రం అందజేశారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఎత్తిపోతల నీటి పథకాలకు సంబంధించిన విద్యుత్ మోటార్లు, పైపులైన్లు చోరీకి గురి అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ముందు జాగ్రత్త చర్యగా రైతు కమిటీలు నీటి పథకాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కమిటీలకు ఇచ్చిన ఆదేశాలలో పేర్కొన్నారు. ఎక్కడైనా చోరీలు జరుగుతే అందుకు కమిటీలే బాధ్యత వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఎత్తిపోత పథకాల నిర్వహణలో బాధ్యతారాహితంగా వ్యవహరిస్తే ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుసరించి తీసుకునే చర్యలకు కమిటీలు బాధ్యత వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు.

# సిమెంట్ రోడ్డు పనుల ప్రారంభం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 25:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్య పాలెం గ్రామానికి సిమెంటు రోడ్లు మంజూరు అయ్యాయి. ఎన్ ఆర్ జి ఎస్ పథకం కింద శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి 35 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. గాలి చెన్నయ్యపాలెం గ్రామం నుండి నెమళ్లకుంట ఉండే రస్తాలో 400 మీటర్ల పొడవు వరకు ఈ సిమెంటు రోడ్డు నిర్మాణం పనులను చేపడుతూ ఉన్నారు. పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట్రాముడు ఈ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కంచర్ల లింగారెడ్డి కూడా పాలుపంచుకుంటున్నారు.

# పన్ను వసూలుకు ప్రజలు సహకరించాలి డీడీఓ వెంకట్ శేషయ్య

**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 25 (పల్లె వెలుగు)**



పన్ను వసూలుకు ప్రజలు తప్పనిసరిగా సహకారం అందించాలని, తమ ఆస్తులకు సంబంధించిన పన్నులను పంచాయతీలకు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని బద్వేల్ డివిజనల్ అభివృద్ధి అధికారి వెంకట్ శేషయ్య తెలిపారు. బుధవారం మండలంలోని రంగసముద్రం, పోరుమామిళ్ల పంచాయతీలలో నిర్వహిస్తున్న పన్ను వసూలు ప్రత్యేక డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల్లో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడారు. పన్నులను ఆన్‌లైన్ విధానంలో మాత్రమే చెల్లించాలని సూచించారు. పంచాయతీల అభివృద్ధికి పన్నులు కీలకమైనవని, పన్నులు పూర్తిస్థాయిలో చెల్లించినప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీలలో పన్ను వసూలు లక్ష్యాలను మండలంలోని అన్ని పంచాయతీలకు కేటాయించామని తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ శుక్రవారం వరకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగుతుందని వివరించారు. అనంతరం కృష్ణ శారదా కళాశాలలో పన్ను వసూలు ప్రక్రియను డీడీఓ పరిశీలించారు. పన్నులు చెల్లించని వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా అనర్హులవుతారని స్పష్టం చేశారు.

## వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 25 పల్లె వెలుగు



జిల్లా లోని స్త్రీ శిశు సంక్షేమ శాఖలో భాగమైన వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్ నందు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది మరియు డిస్ట్రిక్ మిషన్ కో ఆర్డినేటర్ విద్యార్థులకు బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా , సైబర్ క్రైమ్ గురించి వివరించడం జరిగింది. మహిళలపై జరిగే అత్యాచారాలు, లైంగిక వేధింపులు,సామాజిక మాధ్యమాల ద్వార ఎదురయ్యే సమస్యల గురించి మరియు టోల్ ఫ్రీ నెంబర్స్ 181,1098,100 గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయం

సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ



వెల్దండ ఫిబ్రవరి 25 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:

గ్రామాన్ని ప్రాధాన్యత క్రమంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తమ లక్ష్యమని పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ అన్నారు. బుధవారం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన రూ. ఐదు లక్షలతో చేపట్టాలని అంతర్గత సిమెంట్ రహదారి నిర్మాణ పనులను కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యలు అన్నింటిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్ చారి, మాజీ ఎంపీటీసీ చక్రవర్తి గౌడ్, నాయకులు అంజయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మెర ఘటనపై.. మాదిగల ఐక్యవేదిక కొవ్వొత్తుల ర్యాలీ

వెల్దండ ఫిబ్రవరి 25 ప్రతినిధి రామాంజనేయులు పల్లె వెలుగు దినపత్రిక :



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ జాతరలో దాడి చేసి పసికందు మృతికి కారణమైన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వెల్దండ మండల మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రం నుంచి హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు పసికందు ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ మౌనం పాటించి పసికందు మృతికి కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మాదిగల ఐక్యవేదిక నాయకులు తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా.. గుండాల గ్రామంలో సర్పంచ్ జక్కుల శిరీష వెంకటేష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు దూళ్ల సామెల్, ఉపాధ్యక్షులు మంగళగిరి శ్రీను, ప్రధాన కార్యదర్శి మునగల్ శెట్టి మల్లేష్, ప్రచార కార్యదర్శి ఈదులపల్లి శ్రీనివాసులు, పోలే అశోక్, నాయకులు జంగిలి ఆనంద్, జంగిలి నిరంజన్, ముదిగొండ రమేష్, మాజీ ఎంపిటిసి లింగం, కొప్పు శ్రీను, పాత్రికేయులు దాసరి బద్రి, మీడియా కన్వీనర్ దండు జగన్, ఈదులపల్లి లక్ష్మణ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ చెయ్యేది

వెల్దండ ఫిబ్రవరి 25 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:



వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో గల భారతదేశ జాతిపిత, శాంతి ప్రదాత అహింసా మార్గంలో భారతదేశానికి స్వాతంత్రాన్ని సాధించిన మహాత్మా గాంధీ ఎడమ చేయి విరిగిపడి కళ్లద్దాలు ధ్వంసమయ్యాయి. స్వాతంత్ర్య సమరంలో పదవులు ఆశించకుండా శాంతి మార్గంలో భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన బాపూజీ మహాత్మా గాంధీ చేయి విరగడం వలన సగటు భారతీయులు, ఆయన అభిమానులు, పోతేపల్లి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, దాతలు గాంధీ విగ్రహానికి మరమ్మతులు చేపట్టి విరిగిపోయిన చేతిని సమకూర్చాలని కోరుతున్నారు.

# అందరూ ఏకమై అసలు కథ చెబుతున్నారు

ఫిబ్రవరి 25 పల్లె వెలుగు

అబద్దాలని ప్రచారం చేస్తూ, చరిత్రని వక్రీకరిస్తూ ఏళ్లకుఏళ్లుగా వీధుల్లో పడి విషం చిమ్మిన కాషాయమూకకి ఇప్పుడు గడ్డుకాలం మొదలైంది. కుల, మతాల పేరుతో దేశ సౌభ్రాతృత్వాన్ని, సామరస్యాన్ని చెడగొట్టాలని చూసిన ప్రతి చోటా జనం తిరగబడుతున్నారు. తాజాగా కేరళలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ వెండితెర సాక్షిగా మూక విద్వేష ప్రచారం చేపట్టింది. ఆ వికృత చేష్టలకి కేరళ యువత ఇప్పుడు గట్టిగా సమాధానం చెబుతోంది. 'బీఫ్ తినమని ఒక వర్గం మరో వర్గాన్ని బలవంతంగా ప్రేరేపిస్తోంది' అని అర్థం వచ్చేలా రెండు మతాలని రెచ్చగొట్టాలని పన్నిన ఈ పన్నాగాన్ని సోషల్ మీడియా వేదికగా 'జెన్‌జీ'లు తిప్పికొడుతున్నారు. ఇదీ 'కేరళ రియల్ స్టోరీ' అంటూ తమ వాణిని బలంగా వినిపిస్తున్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఎన్నో వాస్తవ కథలతో ఇన్‌స్టా, ఫేస్ బుక్ నిండా ఇప్పుడు 'కేరళ రియల్ స్టోరీ' నిండిపోయింది. 'ఇండియా యూత్' పేరుతో ఫేస్‌బుక్‌లో ఓ యువ బృందం ఒక వీడియో చేసింది. అందులో 'కేరళ ప్రజలకి పరోటా బీఫ్ ఇష్టమైన వంటకం. కేరళలోని ఏ మాంసాహార హోటల్లో అయినా ఇది సాధారణంగా లభించే డిష్. ఇక్కడున్న హిందువులతో పాటు అన్ని వర్గాల వారు దీన్ని తింటారు. ఇది కూడా తెలియకుండా మీరు ఎలా ఉన్నారు? ఒకసారి కేరళకి రండి. ఆ వంటకం ఎంతో ఇష్టంగా తింటున్న వాళ్లని చూడండి. మీరు చూపించిన సన్నివేశం కేరళ రియల్ స్టోరీ కాదు. అది బిజెపి ఫుడ్ స్టోరీ' అంటూ ఓ మహిళ మాట్లాడుతూ చివరిలో బీఫ్ తింటున్నట్లు కనిపిస్తోంది. మరో వీడియోలో ఒక చేతిలో బీఫ్ పరోటా ఉన్న ప్లేటు, మరోచేతిలో సెల్‌ఫోన్ పట్టుకున్న ఓ మహిళ ఎంతో ఇష్టంగా ఆ ఫుడ్ తీసుకుంటూ ఇలా మాట్లాడింది. 'ఇది నాకు ఎంతో ఇష్టమైన వంటకం. నాకే కాదు. కేరళలో ఎంతోమందికి ఇది ఇష్టం. ఇది ఎవరూ ఎవరికీ బలవంతంగా నోరు తెరిపించి మరీ పెట్టరు. ఎందుకంటే ఇప్పటికే ఇక్కడ ఎంతోమంది దీన్ని ప్రేమిస్తారు. నా పేరు మనీషా రాధాకృష్ణ. హిందూ మహిళ అయిన నేను క్రిస్టియన్ వ్యక్తిని పెళ్లాడాను. మాకు ఇద్దరు పిల్లలు. ఒకరి మతాలని ఒకరు గౌరవించుకుంటూ మేం చాలా సంతోషంగా ఉన్నాం. మా పిల్లలు రెండు మతాలని ఆచరిస్తారు. మాలాగే ఇక్కడ ఎంతోమంది జంటలు ఉన్నారు. ఇదే మా 'కేరళ నిజమైన కథ' అని మనీషా విడుదల చేసిన వీడియోను వేలాదిమంది ఇష్టపడ్డారు. మరికొందరైతే..'ఆవు పేడ, మూత్రం తాగే మూకకి, బీఫ్ వంటకం దేన్ని నుండి తయారుచేస్తారో కూడా తెలియదు. ఉత్తరప్రదేశ్‌లో ఆవులు ప్లాస్టిక్ చెత్త తిని చనిపోతుంటే కేరళలో ఆవులు ఎంతో గౌరవంగా జీవిస్తున్నాయి. ఇక్కడి ప్రజలు వాటికి ఏ హానీ కలగకుండా చూసుకుంటారు. ఆ విషయం ఈ సంఘీ మూకకి ఒకపట్టాన అర్థం కాదు' అంటూ సమాధానాలు కూడా ఇచ్చారు. బీఫ్ తినడాన్ని చాలా సీరియస్ ఇష్యూగా ఎంతో కాంట్రవర్సీ చేయాలని చూసిన మూకకి హిందూ–ముస్లిం యువత ఏకమై చుక్కలు చూపిస్తున్నారు. ముఖ్యంగా మహిళల సోషల్ మీడియా ఖాతాల నుండి ఈ వీడియోలు విడుదలవుతున్నాయి. మేధావులు, పాలకులకి తోటు కేరళ ప్రజలు తమ ఆహారపు అలవాట్లని, తమ ప్రజల మధ్య నెలకొన్న మతసామరస్యాన్ని ప్రపంచానికి అర్థమయ్యేలా చెబుతున్నారు. కేరళ సమాజం ఈ విషయంపై ఇంతలా స్పందించడానికి గల కారణాన్ని ఇంకాస్త లోతుగా అర్థం చేసుకుందాం. సామరస్య చిహ్నాలకి కేరళ నెలవు తిరువనంతపురం శివారులోని వెంజరమూడు వద్ద మేలేకుట్టిమూడు శ్రీ చాముండేశ్వరి ఆలయం, పారయిల్ మసీదు ఒకే నేమ్ బోర్డుని కలిగి ఉంటాయి. మూడేళ్ల క్రితం ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పుడు ఆలయానికి దారితీసే రహదారి ప్రారంభంలో సైన్ బోర్డుని ఏర్పాటు చేయాలని అధికారులు భావించారు. అయితే ఆ ప్రాంతంలో అప్పటికే మసీదు ప్రవేశద్వారం నిర్మించి ఉంది. ఇక్కడే అసలైన కేరళ కథకి అద్దం పట్టే విషయం ఒకటి జరిగింది. మసీదు ప్రవేశద్వారంతో ఆలయ ప్రవేశద్వారాన్ని పంచుకునేందుకు మసీదు నిర్వాహకులు ముందుకొచ్చారు. ఇప్పుడు ఆ ప్రవేశ ద్వారం ఒక పక్క 'ఓం', మరోపక్క నక్షత్రం, చంద్రవంక చిహ్నాలతో కనిపిస్తోంది. ఈ ఒక్క చోటే కాదు, కాసరగోడ్‌లో కూడా ఆలయం, మసీదు ఉమ్మడి ప్రవేశద్వారాన్ని పంచుకున్నాయి. కేరళ రాజధాని త్రివేండ్రమ్‌లో మసీదు, ఆలయం, చర్చి ఒకే దగ్గర కనిపిస్తాయి. ఆ ప్రార్థనాలయాలపై ముద్రించిన చిహ్నాలు కేరళ నిజమైన కథకి సాక్ష్యాలు. విభిన్న విశ్వాసాల మధ్య సామరస్యంగా నివసించే కేరళ ప్రజల ఐక్యతకి ప్రతిబింబాలు. రోడ్డుకి ఆనుకుని పక్కపక్కనే ఉన్న ఈ నిర్మాణాలు కేరళ సమకాలీన సంస్కృతికి తార్కాణం. మతసామరస్యానికి ప్రతీకగా ఇంతటి చరిత్ర కలిగిన కేరళ సమాజాన్ని విచ్ఛిన్నం చేయాలని, ఆ ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని పెద్ద కసరత్తు చేసి మరీ మూక స్క్రిప్ట్ తయారు చేసింది. అయితే సాధారణ



పౌరులు, మహిళలు ఎటువంటి స్క్రిప్ట్ లేకుండా మభ్యపెట్టలేని, మరుగుపరచలేని కేరళ సహజీవన నీతిని ఆన్‌లైన్ వేదికగా నిర్భయంగా ప్రదర్శిస్తున్నారు. భారతదేశ నిజమైన వారసులైన వారందరినీ మనసారా అభినందిద్దాం. మసీదులో 'ఓం నమశ్శివాయ' భజనలు.. ప్రేమికుల దినోత్సవం రోజున కేరళ కొట్టాయంలో జరిగిన ఒక సంఘటన గురించి కూడా ఇప్పుడు అందరూ తప్పక తెలుసుకోవాలి. ఫిబ్రవరి 13, 2026న కుమారనెల్లూరులోని మక్కా మసీదు మదర్సా హాలులో ఒక అసాధారణ దృశ్యం కనిపించింది. అక్కడ ధూపం, దీపాలు మండుతున్నాయి. భజనలు చేస్తున్నారు. శంఖం, కొమ్ము బూర అదేపనిగా మోగుతోంది. గది అంతా 'ఓం నమశ్శివాయ' మంత్రోచ్ఛారణతో నిండిపోయింది. ఇవన్నీ హిందూ మహిళ అయిన 62 ఏళ్ల వృద్ధురాలు అంతిమసంస్కారాల్లో భాగంగా అక్కడ నిర్వహించారు. ఆ క్షణంలో ఆ చోటు అంతా లోపలా బయట ఉన్న వాళ్లంతా 'రామ రామ' అని బిగ్గరగా అరిచారు. పేదరాలైన ఆ హిందూ మహిళ ఓ ఇరుకైన ఇంట్లో నివసించేది. శవపేటిక కూడా ఆ ఇంటి ముందుకు వెళ్లలేని పరిస్థితిలో పొరుగునే ఉన్న మసీదు కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. 'మీకు అవసరమైనంత కాలం మా మదర్సా హాల్‌ని ఉపయోగించుకోండి. అవసరమైన సౌకర్యాలని అందిస్తామ'ని చెప్పారు. 'మతం, కులం కంటే ముందు ఇతరులకి మంచి చేయడం మన విధి' అంటూ ఆ వృద్ధురాలి చివరిచూపుని చూసేందుకు వచ్చిన హిందూ వ్యక్తులందరికీ మసీదు అధికారులు సదుపాయాలు చేశారు. సాయంత్రం ఆ వృద్ధురాలి దహన సంస్కారాలు పూర్తయిన తరువాత ఆమె కుటుంబసభ్యులు మసీదు నిర్వాహకులకి కృతజ్ఞతలు చెబుతూ అక్కడి నుండి బయటకివెళ్లారు. అలా వెళ్తున్న వారందరి కళ్లల్లో నీళ్లు కనిపించాయి. అవి కృతజ్ఞతకి, ఆప్యాయతకి సాక్ష్యంగా నిలిచిన 'కేరళ నిజమైన కథ'కి సజీవ రూపాలు.

# రాజమహేంద్రవరంలో విషపు పాలు

ఫిబ్రవరి 25 పల్లె వెలుగు

కల్తీ పాలు తాగి నలుగురు మరణించడం బాధాకరం. ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా (మూత్రం ఆగిపోవడం) లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు అలముకున్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు హేతువని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడంతోపాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు




సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ ఎంత? ఫుడ్ సేఫ్టీ అడ్రస్ ఎక్కడీ కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా? ఈ ప్రశ్నలు ప్రజలను వేధిస్తుంటాయి. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి–పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రపంచబ్యాంక్ ఆదేశాలకు తలొగ్గి ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంతకూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం సహకార రంగాన్ని తన అధీనంలోకి తెచ్చుకున్నాక డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కొర్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం తప్పుడు దారులు వెతుకుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడి పశువుల సంఖ్యపై అనుమానాలున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృత్రిమ మేధ పల్లవి ఎత్తుకోగా పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వ ఫుడ్‌ప్రాసెసింగ్ పాలసీలో భాగంగా రాష్ట్రానికొస్తున్న పరిశ్రమల్లో పాలు, పదార్థాలకు సంబంధించిన యూనిట్లే ఎక్కువ. వాటికి ప్రభుత్వం అపరిమితమైన రాయితీలిస్తోంది. పాడి–పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రపంచబ్యాంక్ ఆదేశాలకు తలొగ్గి ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంతకూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం సహకార రంగాన్ని తన అధీనంలోకి తెచ్చుకున్నాక డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కొర్పొరేటీకరణ సదరు పరిశ్రమలు ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు విక్రయిస్తున్నాయా లేదా అనే ప్రభుత్వ తనిఖీలు అనుమానమే. తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. అదే జరిగితే నాణ్యతకు పాతరేసినట్లే. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే. అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది.

# ఐరోపా ఏదైనా ప్రత్యామ్నాయం చూపగలుగుతుందా

ఇప్పుడు ట్రంప్ ప్రభుత్వం విదేశాల నుండి వచ్చినవారిపైన మాత్రమే కాకుండా అమెరికన్ పౌరులమీద కూడా అణచివేత చర్యలకు పాల్పడుతోంది. దాంతో ఇప్పుడు అమెరికాలో ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థ సమర్ధకులలో ఒక ధోరణి తలెత్తింది. అమెరికాకు, చైనాకు భిన్నంగా మూడో మార్గంగా ఐరోపా ఏదైనా ఒక కొత్త ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపగలుగుతుందా? అని వాళ్ళు ఆ వైపు చూడడం ప్రారంభించారు. చైనా అనుసరించే మార్గం ఒక ప్రత్యామ్నాయం అని వాళ్ళు ముందు నుంచీ భావించడం లేదు. ఈ పెట్టుబడిదారీ ఉదారవాద మేథావులు ఇప్పుడు పెట్టుబడిదారీ విధానాన్ని, ప్రజాస్వామ్యాన్ని, మానవ హక్కుల్ని, సామాజిక న్యాయాన్ని–అన్నింటినీ కలిపి సమర్ధవంతంగా నిర్వహించగల పరిస్థితి యూరప్‌కి ఉందేమోనని ఆశపడుతున్నారు. ఈ విధంగా నిర్వహించగల పరిస్థితి ఉండాలంటే ముందు ఐరోపా దేశాలు తమ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకొంటూనే మరోవైపు మితవాద శక్తులు బలపడకుండా వాటిని అదుపు చేయగలిగివుండాలని కోరుతున్నారు. అమెరికన్ ఉదారవాదులకు ఐరోపా దేశాలలోని ప్రజాస్వామ్యం ఆకర్షణీయంగా కనపడుతుందేమో గానిడమూడవ ప్రపంచ దేశాల వారికి మాత్రం ఆ దేశాలు సామ్రాజ్యవాద దేశాలుగానే కనిపిస్తాయి. పేరుకి వలస విధానం అంతరించినట్టు ఉండవచ్చు గాని, ఇప్పుడు కూడా వాటిని సామ్రాజ్యవాద దేశాలుగానే పరిగణిస్తాం. తమ పట్ల 'విధేయత' చూపని మూడవ ప్రపంచ దేశాల ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అమెరికన్ సామ్రాజ్యవాదం పన్నిన కుట్రల్లో అత్యధిక భాగం బ్రిటన్ సహకారంతో, సమర్ధనతో కొనసాగినవే. ఇరాన్‌లో మొసద్దెక్ ప్రభుత్వం మొదలు, కాంగోలో లుముంబా, ఇరాక్‌లో సద్దాం హుస్సేన్ వరకూ అలా కుట్రలకు బలైనవే. వాటన్నింటినీ బ్రిటన్ సమర్ధించింది. చాలా ఆఫ్రికా దేశాల్లో, అక్కడ పేరుకి వలస పాలన అంతం అయినట్టు చెప్తున్నా, ఇప్పటికీ ఫ్రెంచి సైన్యాలు మోహరించే వున్నాయి. బుర్కినా ఫాసోలో అక్కడి అధ్యక్షుడు థామస్ సంకారా తమ దేశం నుండి ఫ్రెంచి సేనలను ఖాళీ చేయమని ఆదేశించిన కొద్ది రోజులకే అతడిని కుట్రలో పదవీచ్యుతుడిని చేసి హత్యగావించారు. ఆ కుట్ర వెనుక ఫ్రాన్స్ హస్తం ఉందన్న బలమైన అనుమానం నేటికీ ఉంది. ఇప్పుడిప్పుడే ఆ బుర్కినా ఫాసోతో సహా కొన్ని పశ్చిమ ఆఫ్రికా దేశాలు తమ వద్ద మోహరించి వున్న ఫ్రెంచి సేనలను వదిలించుకోడానికి మళ్ళీ ప్రయత్నాలను మొదలుపెట్టాయి. ఈ ఐరోపా దేశాలన్నీ గాజాలో కొనసాగుతున్న సామూహిక నరహత్యలను సమర్ధిస్తూనే వున్నాయి. చాలా ఐరోపా దేశాల్లో ఉండే ఉదారవాద మేథావులు సైతం దానిని సమర్ధించే పనిలో పడ్డారు. బెర్లిన్ చలన చిత్రోత్సవాలకు న్యాయనిర్ణేతల కమిటీకి చైర్‌పర్సన్‌గా ఉన్న జర్మన్ చిత్ర నిర్మాత విమ్ వెండర్స్‌ను గాజా నరమేథం గురించి అడిగితే, సినిమాలకు రాజకీయాలను దూరంగా ఉంచాలని సమాధానమిచ్చారు. ఇదంతా కాసేపు మరిచిపోదాం. ఉక్రెయిన్‌కు, రష్యాకు నడుమ యుద్ధ ప్రసక్తే తలెత్తకుండా మిన్స్క్‌లో కుదిరిన శాంతియుత ఒప్పందాన్ని ఈ ఐరోపా దేశాలే చెడగొట్టిన వైనాన్నీ మరిచిపోదాం. ఇప్పుడు ఆ రెండు దేశాల మధ్యా ఎటువంటి శాంతి ఒప్పందమూ జరగకుండా అవి అడ్డుపడుతున్న సంగతీ మరిచిపోదాం. నాటో కూటమిని రష్యన్ సరిహద్దుల దాకా విస్తరించడానికి ఈ దేశాలు ప్రయత్నించిన వాస్తవాన్నీ మరిచిపోదాం. ఈ దేశాలు ఒబామా అధ్యక్షుడిగా ఉన్నకాలంలో అతడి ప్రభుత్వ తోడ్పాటుతో ఉక్రెయిన్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన విక్టర్ యానుకోవిచ్ ప్రభుత్వాన్ని కూలదోసిన కుట్రలో భాగస్వాములైన విషయాన్నీ మరిచిపోదాం (ఈ వాస్తవాన్ని అమెరికాలో ఉన్న కేటో ఇన్‌స్టిట్యూట్ బాహాటంగానే ఒప్పుకుంది). అన్నీ మరిచిపోయి, ఐరోపా 'మూడో ప్రత్యామ్నాయాన్ని' చూపగలదా అన్న వాదనకే మన పరిశీలనను పరిమితం చేద్దాం. ఇలా ఐరోపా ప్రత్యామ్నాయం గురించి మాట్లాడుతున్న వారంతా అమెరికాలో ట్రంప్ చేస్తున్న అనుచిత, అసందర్భ కార్యకలాపాలన్నీ అతడి వ్యక్తిగత వైఫల్యాలుగానే పరిగణిస్తున్నారు. అసలు అటువంటి వ్యక్తి మళ్ళీ అమెరికాకు అధ్యక్షుడిగా ఎలా ఎన్నిక కాగలిగాడన్నది వాళ్ళు ప్రశ్నించుకోడం లేదు. అమెరికాలో ట్రంప్ ఎన్నికైనట్టుగానే, ఐరోపా దేశాల్లో కూడా ఉదారవాద మధ్యేవాద శక్తులు బలహీనపడి అక్కడ కూడా మితవాద శక్తులే ఎందుకు బలపడుతున్నాయన్నది వాళ్ళు పరిశీలించడం లేదు. మరోవిధంగా చెప్పాలంటే, ట్రంప్ ఎన్నికను గాని, ఐరోపాలో రాజకీయ పరిణామాలు గాని ప్రస్తుత పెట్టుబడిదారీ వ్యవస్థ ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభంతో సంబంధం లేనట్టుగానే వాళ్ళు చూస్తున్నారు. వర్తమాన కాలపు పెట్టుబడిదారీ వ్యవస్థలో అమెరికాలోను, ఐరోపాలోను అన్నింటికన్నా కొట్టవచ్చినట్టు కనిపించే లక్షణం ఒకటుంది. ఆ



దేశాలన్నింటిలోనూ జాతీయ ఆదాయాల్లో కార్మిక వర్గపు వాటా చాలా పెద్ద ఎత్తున పడిపోతోంది. 2011లో ఒక సగటు అమెరికన్ కార్మికుడి వేతనం 1968లో అతడికి వచ్చిన వేతనం కన్నా కూడా తగ్గిపోయిందని జోసెఫ్ స్టిగ్లిట్జ్ పేర్కొన్నారు. ఐరోపా కేంద్ర బ్యాంక్ చెప్పిన ప్రకారం, అక్కడి దేశాల్లో నిజవేతనాలు 2022–23లో చాలా తీవ్రంగా పడిపోయాయి. 2024 లో కూడా అవి కనీసం 2021నాటి స్థాయికి కూడా చేరలేకపోయాయి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా జర్మనీలో ఇంధన సంక్షోభం తలెత్తింది. దాంతో అక్కడి కార్మికుల పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. నయా ఉదారవాద విధానాలను అమలు చేసిన కారణంగా చౌకగా కార్మికులు లభించే మూడవ ప్రపంచ దేశాలకు చాలా సరుకుల ఉత్పత్తి తరలిపోవడం జరిగింది. దాని పర్యవసానంగా ఐరోపా, అమెరికా కార్మికులు తమ వేతనాలను అంతకు మునుపు పెంచుకోగలిగినట్టు పెంచుకోలేని అశక్తులైపోయారు. ఆ కార్మికుల్లో పెరుగుతున్న ఆగ్రహావేశాలను అక్కడి మితవాద శక్తులు ఉపయోగించుకుని బలపడ్డాయి. నయా ఉదారవాద విధానాలను అమలు చేసిన ఉదారవాద, మధ్యేవాద పార్టీలు ఆ కార్మికుల ఆగ్రహానికి గురయ్యాయి. ఐరోపా ఖండంలో ఆ పార్టీలు బలహీనపడడానికి ఇదే కారణం. నిజానికి ఈ మధ్యేవాద ఉదారవాద పార్టీల నాయకుల్లో చాలామందికి–వాళ్ళలో అమెరికాకు చెందిన హిలరీ క్లింటన్, బ్రిటన్ లోని న్యూ లేబర్ పార్టీ నాయకత్వం, ఫ్రాన్స్ నాయకుడు మాక్రాన్, జర్మనీ లోని ఫ్రెడరిక్ మెర్జ్ వంటి వారికి–తమ తమ దేశాలలోని కార్మికుల దురవస్థలు పట్టవు. అందుచేత ఆ కార్మికుల పట్ల వారికి సానుభూతి కూడా లేదు. వీళ్ళలో చాలామంది రాజకీయాల్లోకి రాకమునుపు బడా కార్పొరేషన్లలో పెద్ద స్థాయి ఉద్యోగులుగా ఉన్నవాళ్ళే. బ్లాక్‌రాక్ అనే బ్రహ్మాండమైన ఆర్థిక సంస్థలో ఉద్యోగిగా పని చేసినవాడు ఈ ఫ్రెడరిక్ మెర్జ్. అందువల్లే ఆ కార్మికులంతా అటు మితవాద శక్తుల వైపు గాని, ఇటు వామపక్ష శక్తుల వైపు గాని మళ్ళారు. బ్రిటన్‌లో వామపక్షనేత అయిన జెరెమీ కోర్బిన్‌వీ వైపు కార్మికులు మొగ్గు చూపినప్పుడు అక్కడ ఉన్న ఈ మధ్యేవాద, ఉదారవాద నేతలందరూ కూడబలుక్కుని అతడికి వ్యతిరేకంగా మితవాదుల్ని బలపరిచారు. అమెరికాలో బెర్నీ శాండర్స్ విషయంలో కూడా అదే విధంగా జరిగింది. ఒక్క ఫ్రాన్స్‌లో మాత్రం వామపక్ష శక్తులు బలంగా ఉన్నందున అక్కడ మితవాద నాయకురాలు లీ పెన్ ను వారంతా రెండో స్థానానికి నెట్టగలిగారు. ఇప్పుడు ఈ ఉదారవాద శక్తులు తమకు దూరమైన కార్మికవర్గం మద్దతు తిరిగి పొందగలగాలంటే ముందు ఆ కార్మికుల వేతనాల దిగజారుడు క్రమాన్ని ఆపగలగాలి. జాతీయాదాయంలో వారి వేతనాల వాటా పెరిగే దిశగా చర్యలు తీసుకోగలగాలి. అప్పుడే వారి మద్దతు పొందగలుగుతారు. అప్పుడే మితవాద శక్తుల విజృంభణకు కళ్ళెం వేయగలుగుతారు. అయితే ఆ దిశగా చర్యలు తీసుకోవడం అంటే ప్రభుత్వం ద్రవ్య వ్యవస్థలో చురుకుగా జోక్యం చేసుకోవాలి. కాని నయా ఉదారవాద విధానాల కాలంలో ప్రభుత్వం ఈ విధమైన జోక్యానికి గనుక పూనుకుంటే ఆ దేశం నుండి పెట్టుబడులు వెంటనే పలాయనం చిత్తగిస్తాయి. అటువంటి పరిస్థితిని ఈ పెట్టుబడిదారీ పార్టీలు, అవి ఎంత ప్రజాస్వామ్యం గురించి తాపత్రయపడేవి అయినప్పటికీ, తట్టుకోలేవు. అందుచేత దేశ ద్రవ్య వ్యవస్థలో వాటి ఆధ్వర్యం లోని ప్రభుత్వాలు బలంగా జోక్యం చేసుకోలేవు. ఈ పార్టీల మీద అసంతృప్తిని ఉపయోగించుకుని అధికారాన్ని చేజిక్కించుకున్న మితవాద పార్టీలు కూడా కార్మికుల స్థితిగతుల్ని మెరుగుపరచలేవు. అందుచేత ఎన్నికల ముందు కార్మికుల తరఫున మాట్లాడినా, హామీలిచ్చినా, గెలిచిన తర్వాత ఆ కార్మికులకు ద్రోహం చేస్తాయి. ఆ మితవాద పార్టీలకు గుత్తపెట్టుబడిదారుల మద్దతు ఉంటుంది. ఆ మద్దతును నిలుపుకోవాలంటే ఆ గుత్తపెట్టుబడిదారుల లాభాల వాటాను పెంచాలే తప్ప తగ్గించే చర్యలు తీసుకోకూడదు. అందుచేత నయా ఉదారవాద ఆర్థిక చట్రం నుండి విడగొట్టుకుని కార్మికవర్గానికి అనుకూల దిశలో విధానాలను చేపట్టగలిగేది ఒక్క వామపక్ష శక్తులు మాత్రమే. కీన్సియన్ విధానాల నుండి నయా ఉదారవాద విధానాలవైపు మళ్ళిన తర్వాత అది అనివార్యంగా సమాజంలోని అసమానతలను, సంపద కేంద్రీకరణను అంతకంతకూ పెంచుతూ పోతుందని, అది కార్మికులను దారిద్ర్యం లోకి నెడుతుందని, ఆ దుర్భర పరిస్థితుల పట్ల అసంతృప్తి చెందడం వలన కార్మికులు మితవాదం వైపు మొగ్గు చూపుతారు. ట్రంప్ విధానాలతో ఇబ్బందులు పడుతూ ప్రత్యామ్నాయంగా ఐరోపా వైపు చూస్తున్న బూర్జువా ఉదారవాద శక్తులకు ఈ వాస్తవం అవగతం కాదు. నయా ఉదారవాద విధానాల్లోనే అంతర్లీనంగా ఉన్న ఈ సంపద కేంద్రీకరణ లక్షణాన్ని విడిగా వదిలించుకోవడం సాధ్యపడదు. అందుచేత నయా ఉదారవాద విధానాలకే కట్టుబడ్డ ఐరోపా పార్టీలు అమెరికాకు ప్రత్యామ్నాయాన్ని చూపించలేవు. పెట్టుబడుల సంచారాన్ని నియంత్రించి బలంగా జోక్యం చేసుకుని ఆర్థిక వ్యవస్థను అసమానతలు తగ్గే దిశగా నడిపించగల వామపక్ష శక్తులు అధికారం చేపట్టినప్పుడు మాత్రమే ఇది సాధ్యం. ఈ అవగాహన కేవలం ఐరోపా దేశాలకు మాత్రమే వర్తించేది అనుకోరాదు. మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకంతటికీ వర్తిస్తుంది. ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అత్యంత సంక్షోభభరితంగా ఉంది. ఈ పరిస్థితుల్లో ఏ దేశంలోనైనా ప్రజాస్వామ్యం బతికి బట్ట కట్టాలంటే ఆ ప్రభుత్వానికి శ్రామికవర్గం (మూడవ ప్రపంచ దేశాలలో కార్మికులు, వృత్తిదారులు, రైతులు, చిన్న ఉత్పత్తిదారులు అందరూ కలిసి శ్రామికవర్గం అవుతారు) మద్దతు తప్పనిసరిగా ఉండాలి. ఇప్పుడు ఐరోపాలోని ప్రభుత్వాలు అన్నీ కలిసి ఒకే ఒక యూరోపియన్ యూనియన్ (ఇ.యు)గా ఏర్పడ్డాయి కనుక ఐక్య ఐరోపా పెట్టుబడుల ఉదారవాద నేతలందరూ కూడబలుక్కుని అతడికి వ్యతిరేకంగా మితవాదుల్ని బలపరిచారు. అమెరికాలో బెర్నీ శాండర్స్ విషయంలో కూడా అదే విధంగా జరిగింది. ఒక్క ఫ్రాన్స్‌లో మాత్రం వామపక్ష శక్తులు బలంగా ఉన్నందున అక్కడ మితవాద నాయకురాలు లీ పెన్ ను వారంతా రెండో స్థానానికి నెట్టగలిగారు. ఇప్పుడు ఈ ఉదారవాద శక్తులు తమకు దూరమైన కార్మికవర్గం మద్దతు తిరిగి పొందగలగాలంటే ముందు ఆ కార్మికుల వేతనాల దిగజారుడు క్రమాన్ని ఆపగలగాలి. జాతీయాదాయంలో వారి వేతనాల వాటా పెరిగే దిశగా చర్యలు తీసుకోగలగాలి. అప్పుడే వారి మద్దతు పొందగలుగుతారు. అప్పుడే మితవాద శక్తుల విజృంభణకు కళ్ళెం వేయగలుగుతారు. అయితే ఆ దిశగా చర్యలు తీసుకోవడం అంటే ప్రభుత్వం ద్రవ్య వ్యవస్థలో చురుకుగా జోక్యం చేసుకోవాలి. కాని నయా ఉదారవాద విధానాల కాలంలో ప్రభుత్వం ఈ విధమైన జోక్యానికి గనుక పూనుకుంటే ఆ దేశం నుండి పెట్టుబడులు వెంటనే పలాయనం చిత్తగిస్తాయి. అటువంటి పరిస్థితిని ఈ పెట్టుబడిదారీ పార్టీలు, అవి ఎంత ప్రజాస్వామ్యం గురించి తాపత్రయపడేవి అయినప్పటికీ, తట్టుకోలేవు. అందుచేత దేశ ద్రవ్య వ్యవస్థలో వాటి ఆధ్వర్యం లోని ప్రభుత్వాలు బలంగా జోక్యం చేసుకోలేవు. ఈ పార్టీల మీద అసంతృప్తిని ఉపయోగించుకుని అధికారాన్ని చేజిక్కించుకున్న మితవాద పార్టీలు కూడా కార్మికుల స్థితిగతుల్ని మెరుగుపరచలేవు. అందుచేత ఎన్నికల ముందు కార్మికుల తరఫున మాట్లాడినా, హామీలిచ్చినా, గెలిచిన తర్వాత ఆ కార్మికులకు ద్రోహం చేస్తాయి. ఆ మితవాద పార్టీలకు గుత్తపెట్టుబడిదారుల మద్దతు ఉంటుంది. ఆ మద్దతును నిలుపుకోవాలంటే ఆ గుత్తపెట్టుబడిదారుల లాభాల వాటాను పెంచాలే తప్ప తగ్గించే చర్యలు తీసుకోకూడదు. అందుచేత నయా ఉదారవాద ఆర్థిక చట్రం నుండి విడగొట్టుకుని కార్మికవర్గానికి అనుకూల దిశలో విధానాలను చేపట్టగలిగేది ప్రవాహాన్ని నిరోధించగలుగుతుంది అని అనుకోలేం. ఇ.యు కి ఉన్న పరిమితులను అక్కడి ప్రభుత్వాలన్నీ కలిసి వ్యవహరించినంత మాత్రాన అధిగమించలేవు. అవన్నీ కలిసినా, నయా ఉదారవాద చట్రానికి లోబడే వ్యవహరించల్సి వుంటుంది. అందుచేత అమెరికాకి ఏ పరిమితి ఉందో, అదే ఐరోపా దేశాలకూ ఉంది. అమెరికా చరిత్ర వేరు, ఐరోపా చరిత్ర వేరు అయివుండొచ్చు. వాటి ఆర్థిక సాంప్రదాయాలు వేరై వుండవచ్చు. కాని ఇన్ని దశాబ్దాల పాటు నయా ఉదారవాద విధానాలను అమలు జరిపిన తర్వాత ఆ విధానాల స్వభావసిద్ధ ధోరణుల అందుచేత దేశ ద్రవ్య వ్యవస్థలో వాటి ఆధ్వర్యం లోని ప్రభుత్వాలు బలంగా జోక్యం చేసుకోలేవు. ఈ పార్టీల మీద అసంతృప్తిని ఉపయోగించుకుని అధికారాన్ని చేజిక్కించుకున్న మితవాద పార్టీలు కూడా కార్మికుల స్థితిగతుల్ని మెరుగుపరచలేవు. దుష్ప్రభావం ఇప్పుడు వాటన్నింటిమీద ఏదో విధంగా పడుతోంది. అందుచేత అమెరికాకు భిన్నంగా ఇ.యు వ్యవహరించలేదు. డొనాల్డ్ ట్రంప్ ఎంత తలతిక్కగా వ్యవహరిస్తున్నట్టు కనిపించినా, నయా ఉదారవాద విధానాల మూల సూత్రానికి (పెట్టుబడులు స్వేచ్ఛగా దేశాల ఎల్లల ప్రతిబంధకం లేకుండా సంచరించడం) మాత్రం బలంగా కట్టుబడే వ్యవహరిస్తున్నాడు.

## ఆసుపత్రికి వచ్చి.. అనంత లోకాలకు

**అప్పారెడ్డిపల్లి గ్రామ అనంత్ రెడ్డి**

**వెల్దండ ఫిబ్రవరి 25 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:**



వెల్దండ మండల కేంద్రం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన ఓ వ్యక్తి అకస్మాత్తుగా అనంత లోకాలకు వెళ్లారు. చారకొండ మండలం శేరి అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనంతరెడ్డి (80) వెల్దండ మండల కేంద్రంలోని మైసమ్మ గుడి సమీపంలో బుధవారం మృతి చెందారు. భర్త మృతిని తట్టుకోలేక రోధిస్తున్న భార్యను స్థానికులు ఓదార్చి, ఓ ప్రైవేటు వాహనం సమకూర్చి అనంతరెడ్డి భౌతిక కాయాన్ని వారి స్వగ్రామానికి తరలించామని గ్రామస్తులు ,స్థానికులు తెలిపారు.

## వెల్దండలో గద్దర్ విగ్రహావిష్కరణ గోడపత్రిక విడుదల

**వెల్దండ ఫిబ్రవరి 25 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:**



వెల్దండ మండల కేంద్రంలో ప్రజా గాయకుడు గద్దర్ విగ్రహావిష్కరణ గోడపత్రిక విడుదల చేశారు. కల్వకుర్తి పట్టణంలో మార్చి 8న ప్రజా గాయకుడు గద్దర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టనున్నారు. అందులో భాగంగా వెల్దండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం విగ్రహావిష్కరణకు సంబంధించిన గోడపత్రికను వివిధ పార్టీల నాయకులు విడుదల చేశారు. గద్దర్ విగ్రహావిష్కరణలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని గద్దర్ విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగిలి నిరంజన్, కళాకారుడు బొజ్జయ్య, ఈదులపల్లి శ్రీనివాసులు,నారాయణ, వార్డు సభ్యులు సిరసనగండ్ల శేఖర్, నాగేష్, పరమేశ్వర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఎస్సై కి ఘన సన్మానం

**వెల్దండ ఫిబ్రవరి 25 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):**




వెల్దండ మండలంలోని శ్రీ సేవాలాల్ ఆటో యూనియన్ నూతన కమిటీ అధ్యక్షులు పోలే తిరుపతయ్య, ఉపాధ్యక్షులు పకాడి అంజయ్య ల ఆధ్వర్యంలో వెల్దండ ఎస్సై కురుమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో బుధవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు అందరూ సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకొని ఇన్సూరెన్స్, ఫిట్నెస్ చేయించుకోవాలని, ప్రతీ ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల లింగయ్య, కోశాధికారి శ్రీను నాయక్, రామాంజనేయులు, సలహాదారులు లాలయ్య, లక్ష్మణ్ నాయక్, చంద్యానాయక్, శివ నాయక్, పోలే రాజు, ప్రవీణ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో 14 తులాల బంగారం అపహరణ.. నిందితుడి అరెస్టు




బయటకు వెళ్తూ ఇంటి తాళం చెవిని దాచిన చోటే దొంగకు దొరకడంతో పని సులువైందనుకున్నాడో దొంగ. అదను చూసి ఇంట్లోకి ప్రవేశించి 14 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించి ఉడాయించాడు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో వెలుగుచూసింది. జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్స్ పెక్టర్ పి నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీకి చెందిన రేకపల్లి లక్ష్మి (63) ఈ నెల 23న సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంటికి తాళం వేశారు.

# ఇండిగో విమానాల ప్రైవేటు నిర్వాకం

ఫిబ్రవరి 25 (పల్లె వెలుగు)




గత నాలుగు రోజులుగా వందలాది ఇండిగో విమానాలు రద్దు కావడం లేదా తీవ్ర ఆలస్యంగా నడవడంవల్ల దేశమంతటా పలు విమానాశ్రయాల్లో వేలాదిమంది ప్రయాణీకులు నిలిచిపోయి తాము ముందుగా నిర్ణయించుకున్న కార్యకలాపాల్లో పాల్గొనలేక తీవ్ర ఆవేదనకు, ఆందోళనకు గురవుతుండడం బాధాకరం. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చెయ్యకపోవడంతో వృద్ధులు, చిన్న పిల్లలు, రోగులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. ఇండిగో ఎయిర్‌లైన్స్ లాభాపేక్ష, పౌర విమానయాన నిబంధనల అమలుపట్ల ఆ సంస్థ నిర్లక్ష్యమే ఈ ఉత్పాతానికి కారణమని తెలిశాక ఎవరికైనా పట్టరాని కోపం కలగక మానదు. మోడీ నాయకత్వానగల కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద పౌర విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాను టాటాకు అప్పగించేసింది. దీంతో ఇండిగో విమానాలు ఆగడంతో ప్రయాణీకులకు ఏదో ఒక ప్రైవేటు సంస్థే గతయింది. సరిగ్గా ఈ పరిస్థితిని ఉపయోగించుకొని వారు విమాన చార్జీలను దాదాపు పది రెట్లు పెంచేశారు. శుక్రవారం ఢిల్లీ నుండి ముంబాయికి చార్జీ 51 వేల రూపాయలు, అదే ముంబాయి నుండి ఢిల్లీ వెళ్లడానికి రూ.48 వేలు వసూలు చేశారు (సాధారణ కనిష్ట చార్జీ ఐదు నుండి ఆరు వేల మధ్య ఉంటుంది). అయినా కేంద్ర ప్రభుత్వం చేష్టలుడిగి కూర్చుంది. ఏదో కారణంతో సమ్మె లేదా బంద్ వంటివి జరిగితే ఆటోవాలా లేదా ట్యాక్సీ డ్రైవర్ కొద్దిగా కిరాయి పెంచి అడిగితే పోలీసులు, ఆర్‌టిఓలు వీరంగం వేయడం మనమెరిగిందే! కానీ బడా విమానయాన సంస్థలు పబ్లిగ్గా దోచేసినా అదుపు చేయవలసిన కేంద్ర ప్రభుత్వం కిమ్మనదు. ఇదీ బడా కార్పొరేట్ల పవర్! వారి మధ్యనున్న బంధానికి నిదర్శనం. 'పైలట్ల కొరతతో పలు ఇండిగో విమానాలు రద్దయ్యాయి' అని అందరూ అంటారు. కాని ఆ కొరత ఎందుకు ఏర్పడింది అని పరిశీలిస్తే అసలు కారణాలు తెలుస్తాయి. విమానాలకు, విమానాశ్రయాలు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్లు, పైలట్లు, కేబిన్ సిబ్బంది ఏవిధంగా ఉండాలి, ఆయా వ్యవస్థలను ఎలా నిర్వహించాలి అన్న విషయాలన్నింటిపై అంతర్జాతీయ ప్రమాణాలున్నాయి. మన దేశంలో వాటిని నిర్ణయించి, అమలు పర్యవేక్షించేది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ). సురక్షిత విమాన ప్రయాణం, ప్రయాణీకుల ప్రాణాలకు భద్రత కల్పించడమే ఆయా నిబంధనల పరమ లక్ష్యం. పైలట్లు ఎంత సమయం విమానం నడపొచ్చు, ఎంత కాలం విశ్రాంతి తీసుకోవాలి, నైట్ డ్యూటీ తదితర అంశాలన్నిటితో ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డిటిఎల్) నిబంధనలు డిజిసిఎ రూపొందిస్తుంది. సవరించిన ఆ నిబంధనలను 2024లో ప్రకటించి 2025 నవంబర్ 1 నుండి అమలు చేయాలని గడువు విధించింది. అలా అమలు చేయాలంటే పైలట్లు, కేబిన్ సిబ్బందిని అదనంగా నియమించాలి. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థగా గొప్పలు చెబుతున్న ఇండిగో ఆ పని చేయకుండా ఉన్న సిబ్బందితోనే పని కానివ్వాలని భావించింది. లేదా డిజిసిఎ నిబంధనల సడలింపునకు ప్రయత్నాలు సాగించి వుంటుంది. అవి ఫలించక తాజా సంక్షోభం నెలకొంది. ఇప్పుడైనా జరిగిందేమిటో చెప్పకుండా కేబిన్ సిబ్బంది హాజరు కాకపోవడంతో బుధవారం పరిస్థితి మరింత తీవ్రమైనట్లు ఇండిగో ఒక ప్రకటనలో తెలపడం తిమ్మిని బమ్మిని చేసే ప్రయత్నమే! కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ముంబాయి-మాల్దీవుల సర్వీస్‌తో సహా అనేక విమానాలు ఆలస్యమయ్యాయని పేర్కొనడం అమానుషం. మరోవైపు పైలట్లను సిక్ లీవ్‌ల నుండి త్వరగా విధుల్లోకి చేరాలని, ఇతరులను వారి ప్రివిలేజ్ లీవ్‌లను వదులుకోవాలని ఇండిగో గత కొన్ని వారాలుగా సిబ్బందిపై ఒత్తిడి తేవడం దారుణం.ఆయా వ్యవస్థలను ఎలా నిర్వహించాలి అన్న విషయాలన్నింటిపై అంతర్జాతీయ ప్రమాణాలున్నాయి. మన దేశంలో వాటిని నిర్ణయించి, అమలు పర్యవేక్షించేది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ). సురక్షిత విమాన ప్రయాణం, ప్రయాణీకుల ప్రాణాలకు భద్రత కల్పించడమే ఆయా నిబంధనల పరమ లక్ష్యం. పైలట్లు ఎంత సమయం విమానం నడపొచ్చు, ఎంత కాలం విశ్రాంతి తీసుకోవాలి, నైట్ డ్యూటీ తదితర అంశాలన్నిటితో ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డిటిఎల్) నిబంధనలు డిజిసిఎ రూపొందిస్తుంది. సవరించిన ఆ నిబంధనలను 2024లో ప్రకటించి 2025 నవంబర్ 1 నుండి అమలు చేయాలని గడువు విధించింది. అలా అమలు చేయాలంటే పైలట్లు, కేబిన్ సిబ్బందిని అదనంగా నియమించాలి. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థగా గొప్పలు చెబుతున్న ఇండిగో ఆ పని చేయకుండా ఉన్న సిబ్బందితోనే పని కానివ్వాలని భావించింది. లేదా డిజిసిఎ నిబంధనల సడలింపునకు ప్రయత్నాలు సాగించి వుంటుంది. అవి ఫలించక తాజా సంక్షోభం నెలకొంది. ఇప్పుడైనా జరిగిందేమిటో చెప్పకుండా కేబిన్ సిబ్బంది హాజరు కాకపోవడంతో బుధవారం పరిస్థితి మరింత తీవ్రమైనట్లు ఇండిగో ఒక ప్రకటనలో తెలపడం తిమ్మిని బమ్మిని చేసే ప్రయత్నమే! కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ముంబాయి-మాల్దీవుల సర్వీస్‌తో సహా అనేక విమానాలు ఆలస్యమయ్యాయని పేర్కొనడం అమానుషం. మరోవైపు పైలట్లను సిక్ లీవ్‌ల నుండి త్వరగా విధుల్లోకి చేరాలని, ఇతరులను వారి ప్రివిలేజ్ లీవ్‌లను వదులుకోవాలని ఇండిగో గత కొన్ని వారాలుగా సిబ్బందిపై ఒత్తిడి తేవడం దారుణం. పరిస్థితి తీవ్రమయ్యాక శుక్రవారంనాడు ఇండిగో యాజమాన్యం వాస్తవాలను బహిరంగంగా ఒప్పుకొంది. ఈ నెల 8 నుండి నిర్వహించగలిగిన విమాన సర్వీసులనే నడుపుతామనీ యథాతథ పరిస్థితి 2026 ఫిబ్రవరి 10 నాటికి తీసుకురాగలమని డిజిసిఎ కు తెలిపింది. వేలాది మంది ప్రయాణీకులు కష్టాలు పడితేనేతప్ప నిజాలు బయటకు రాలేదు. ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించాలంటూ ఎఫ్‌డిటిఎల్ నిబంధనల అమలును డిజిసిఎ తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ మొత్తం ప్రహసనంలో అష్ట కష్టాలు పడడం ప్రయాణీకుల వంతు కాగా ఈ దుస్థితికి కారణమైన ఇండిగో పెద్దగా కోల్పోయినదేమీ లేదు. మరోవైపు ప్రైవేటు ఎయిర్‌లైన్స్ చార్జీలు పెంచి సొమ్ము లూటీ చేశాయి. కనుక పబ్లిక్‌కు కష్టనష్టాలు, ప్రైవేటుకు లాభాల పంట. ఇదీ నేటి భారత్ రీతి. ప్రజలారా బహుపరాక్.

# గడ్డి మందుతో నాశనమైన పంటలు ఏజెంట్ మోసంతో నట్టేట మునిగిన రైతులు

**8 ఎకరాల్లో ఎండిపోయిన సొద్ద పంట రూ.8 లక్షల నష్టం**

బి. కోడూరు ఫిబ్రవరి 25 (పల్లె వెలుగు)

వైయస్సార్ కడప జిల్లా బి.కోడూరు మండలం అమ్మవారిపేట (కృష్ణాపురం) గ్రామంలో గడ్డి నివారణ మందు కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన ముద్దం లక్ష్మి, ఓబయ్య, వెంకటయ్య, నాగమ్మ అనే రైతులు సుమారు 8 ఎకరాల్లో సొద్ద పంట సాగు చేశారు. గడ్డి నివారణ కోసం గ్రామానికి చెందిన ఏజెంట్ రామచంద్రయ్య ఇచ్చిన మందును పిచికారీ చేయగా, కొద్ది రోజుల్లోనే పంట మొత్తం ఎండిపోయిందని రైతులు వాపోతున్నారు. ఈ ఘటనలో తమకు సుమారు రూ.8 లక్షల వరకు నష్టం జరిగినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. "మేము చాలా పేద కుటుంబాలకు చెందినవాళ్లం. కౌలుకు భూమి తీసుకుని అప్పులు చేసి పంట సాగు చేశాం. విత్తనాలు, ఎరువులు, కూలీలకు లక్షల్లో ఖర్చు






పెట్టాం. కానీ ఏజెంట్ ఇచ్చిన మందు కారణంగా మా పైరు మొత్తం మాడిపోయింది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పుడు మా పరిస్థితి ఏమిటి? కుటుంబాలను ఎలా పోషించాలి? పిల్లలను ఎలా చదివించాలి? అప్పుల వారికి ఏమి సమాధానం చెప్పాలి? మా అప్పులు ఎలా తీరాలి? మేము ఎలా బతకాలి?" అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. పంట పూర్తిగా నష్టపోవడంతో జీవనాధారం కోల్పోయిన రైతులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. నష్టాన్ని భరించే స్థితిలో తాము లేమని, అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి, గడ్డి మందు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే తమకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు స్పందించి తమకు న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ సర్కార్

ఫిబ్రవరి 25 (పల్లె వెలుగు)

ఆరుగాలం శ్రమించే అన్నదాతకు ఆసరాగా నిలిచేలా దేశంలోనే తొలిసారిగా 2018లో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్ర రాజకీయాల్లో రైతు సంక్షేమం ఎప్పుడూ సున్నితమైన అంశం. ముఖ్యంగా పంట పెట్టుబడి సాయంగా అమల్లోకి వచ్చిన రైతుబంధు వంటి పథకాలు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, ప్రభుత్వాల రాజకీయ నిబద్ధతకు ప్రమాణాలుగా మారాయి. కానీ పథకం పేరును రైతుభరోసా అని మార్చి గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. అమలులో చిత్తశుద్ధి చూపించడంలేదు. ఇక తాజా పరిణామాలను పరిశీలిస్తే రైతుభరోసా పథకం భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నట్టే కనిపిస్తున్నది. డిసెంబర్‌లో ఇవ్వాల్సిన సాయంపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం, ఈ అంశం క్యాబినెట్ సమావేశంలో ప్రస్తావనకే రాకపోవడం అనేక సందేహాలకు దారి తీస్తున్నాయి. ఆరుగాలం శ్రమించే అన్నదాతకు ఆసరాగా నిలిచేలా దేశంలోనే తొలిసారిగా 2018లో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. ప్రతి సీజన్‌కు ఎకరాకు ఇంత అని నిర్దిష్ట సాయం అందించడం ద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసుకునేందుకు మూల ధనాన్ని పొందాలన్నది పథకం లక్ష్యం. పథకం ప్రారంభంలో ఎకరానికి రూ.4,000గా మొదలు పెట్టిన సాయాన్ని ఆ తర్వాత రూ.5,000కు పెంచారు. ఏడాదిలో రెండు సీజన్లకు కలిపి ఎకరాకు రూ.10,000 అందించే విధంగా అమలు చేశారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులు లబ్ధి పొందారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ పథకం అమలు తీరుపై అన్నదాతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో రైతు సంక్షేమంపై పలు హామీలు ఇచ్చిన అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుభరోసాను ఎలా ఎగవేద్దామా అనే ధోరణిలోనే ఆలోచిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. డిసెంబర్‌లో ఇవ్వాల్సిన రైతుబంధు సాయం ఫిబ్రవరి నెలాఖరులో కూడా రాకపోవడంతో రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నది. మున్సిపల్ ఎన్నికల ముందు రైతుబంధు చెల్లింపులపై స్పష్టత రాకపోవడంతో ప్రభుత్వం విమర్శలకు గురైంది. ఎన్నికల అనంతరం రైతుభరోసా నిధులు విడుదల చేస్తామని ఫిబ్రవరి 4న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నమ్మబలికారు. నాట్లు పూర్తయ్యేలోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని ఫిబ్రవరి 5న వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి.. పొలాల్లో నాట్లు కూడా పూర్తయ్యాయి. కానీ రైతుభరోసా సాయం మాత్రం ఖాతాల్లో పడలేదు. ప్రభుత్వ పెద్దల మాటలు నీటిమూటలుగానే మిగిలిపోవడంతో రైతులు నిరాశలో కూరుకుపోయారు. ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రైతుభరోసా అంశం కనీసం చర్చకు రాలేదు. అత్యంత కీలకమైన అంశం కనీసం ప్రస్తావనకు నోచుకోలేదు. ప్రభుత్వ ఉద్దేశం ఏంటి, అసలు రైతుభరోసా ఇస్తుందా ఇవ్వదా అని అన్నదాతల్లో సందేహాలు కలుగుతున్నాయి. రైతుభరోసా అనేది అన్నదాతలకు పెట్టుబడి సాయం. పంట వేసే సమయంలో నగదు అందకపోతే అప్పుల పాలవ్వాల్సిందేనని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రైతుభరోసా పథకాన్ని కాంగ్రెస్ పాలకులు రాజకీయ కోణంలోనే చూస్తున్నట్టు కనిపిస్తున్నది. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ఇప్పటివరకు 5 సార్లు ఇవ్వాల్సిన రైతుబంధు సాయానికి గాను పూర్తిస్థాయిలో ఇచ్చింది ఒక్కసారి మాత్రమే. 2023 డిసెంబర్‌లో కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడానికి నిధులు సిద్ధం చేసి పెట్టింది. కానీ ఎన్నికల కోడ్ పంపిణీకి ఏర్పడింది. ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆ సాయాన్ని అందించడంలో చాలా ఆలస్యం చేసింది. రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో దిగిరాక తప్పలేదు. 2024 ఏప్రిల్-మేలో ఇచ్చింది. అవి కూడా కేసీఆర్ హయాంలో సిద్ధం చేసి ఉంచిన నిధులే. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 వానకాలంలో ఇవ్వాల్సిన రైతుభరోసాను పూర్తిగా ఎగ్గొట్టింది. 2025 యాసంగిలో మూడు ఎకరాలకు మించి ఉన్న రైతులకు రైతుభరోసా మొండి చేయి చూపించింది. ప్రస్తుత యాసంగికి సంబంధించిన రైతుభరోసా ఇంకా ఎవరికీ అందలేదు. ఇది అందుతుందో లేదో అనే ఆందోళన రైతుల్లో నెలకొన్నది. కనీసం క్యాబినెట్ మీటింగ్‌లో కూడా చర్చించలేదంటే ప్రభుత్వ ఆంతర్యమేంటో అర్థం కావడంలేదని రైతుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా పథకాన్ని రాజకీయ కోణంలోనే చూస్తున్నట్టు అనిపిస్తున్నది. కేసీఆర్ నిధులు సిద్ధం చేసి పెట్టినప్పటికీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఇవ్వకుండా జాప్యం చేసింది. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రైతులను ఏప్రిల్ వరకు పీడించింది. ఓట్ల రాజకీయాల కోసం రైతులను వేధించింది. 2025 వానకాలంలో రైతుభరోసా కూడా సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని విడుదల చేసినట్టుగా కనిపిస్తున్నది. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి. అయినా ప్రభుత్వ పెద్దల్లో ఉలుకూ పలుకు లేదు. రైతుభరోసా అనే ఒక పథకం ఉన్నదని, అది సమయానికి ఇవ్వాలనే ఆలోచన కూడా లేనట్టుగానే ప్రభుత్వంవ్యవహరిస్తున్నది. ఇక్కడ మరో ముఖ్య అంశం సమయపాలన. పంట వేసే సమయం ప్రకారం రైతులకు పెట్టుబడి సాయం ముందుగానే అందాలి. నాట్లు పూర్తయ్యాక డబ్బులు జమైతే ఆ ప్రయోజనం తగ్గిపోతుంది. వ్యవసాయం కాలపరిమితి ఆధారిత రంగం. ఒకసారి సీజన్ మిస్ అయితే నష్టం పూడ్చుకోవడం కష్టం. కాబట్టి రైతుభరోసా వంటి పథకాల అమలులో సమయపాలన అత్యంత కీలకం. ప్రస్తుత జాప్యం వల్ల రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తున్నది. ఇక అత్యంత కీలకమైన రైతుభరోసా అంశం క్యాబినెట్ సమావేశంలో ప్రస్తావించకపోవడంపైనే ప్రధానంగా చర్చ జరుగుతున్నది. ఇప్పటికే రైతుభరోసా పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని చూస్తూ వస్తున్న అన్నదాతలు.. ఇప్పుడు అసలు పథకాన్ని ఎత్తేస్తారా ఏంటి అని ఆందోళన చెందుతున్నారు.రైతుభరోసా పథకాన్ని కాంగ్రెస్ పాలకులు రాజకీయ కోణంలోనే చూస్తున్నట్టు కనిపిస్తున్నది. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ఇప్పటివరకు 5 సార్లు ఇవ్వాల్సిన రైతుబంధు సాయానికి గాను పూర్తిస్థాయిలో ఇచ్చింది ఒక్కసారి మాత్రమే. 2023 డిసెంబర్‌లో కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడానికి నిధులు సిద్ధం చేసి పెట్టింది. కానీ ఎన్నికల కోడ్ పంపిణీకి ఏర్పడింది. ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆ సాయాన్ని అందించడంలో చాలా ఆలస్యం చేసింది. రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో



దిగిరాక తప్పలేదు. 2024 ఏప్రిల్-మేలో ఇచ్చింది. అవి కూడా కేసీఆర్ హయాంలో సిద్ధం చేసి ఉంచిన నిధులే. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 వానకాలంలో ఇవ్వాల్సిన రైతుభరోసాను పూర్తిగా ఎగ్గొట్టింది. 2025 యాసంగిలో మూడు ఎకరాలకు మించి ఉన్న రైతులకు రైతుభరోసా మొండి చేయి చూపించింది. ప్రస్తుత యాసంగికి సంబంధించిన రైతుభరోసా ఇంకా ఎవరికీ అందలేదు. ఇది అందుతుందో లేదో అనే ఆందోళన రైతుల్లో నెలకొన్నది. కనీసం క్యాబినెట్ మీటింగ్‌లో కూడా చర్చించలేదంటే ప్రభుత్వ ఆంతర్యమేంటో అర్థం కావడంలేదని రైతుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా పథకాన్ని రాజకీయ కోణంలోనే చూస్తున్నట్టు అనిపిస్తున్నది. కేసీఆర్ నిధులు సిద్ధం చేసి పెట్టినప్పటికీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఇవ్వకుండా జాప్యం చేసింది. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రైతులను ఏప్రిల్ వరకు పీడించింది. ఓట్ల రాజకీయాల కోసం రైతులను వేధించింది. 2025 వానకాలంలో రైతుభరోసా కూడా సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని విడుదల చేసినట్టుగా కనిపిస్తున్నది. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి. అయినా ప్రభుత్వ పెద్దల్లో ఉలుకూ పలుకు లేదు. రైతుభరోసా అనే ఒక పథకం ఉన్నదని, అది సమయానికి ఇవ్వాలనే ఆలోచన కూడా లేనట్టుగానే ప్రభుత్వంవ్యవహరిస్తున్నది. ఇక్కడ మరో ముఖ్య అంశం సమయపాలన. పంట వేసే సమయం ప్రకారం రైతులకు పెట్టుబడి సాయం ముందుగానే అందాలి. నాట్లు పూర్తయ్యాక డబ్బులు జమైతే ఆ ప్రయోజనం తగ్గిపోతుంది. వ్యవసాయం కాలపరిమితి ఆధారిత రంగం. ఒకసారి సీజన్ మిస్ అయితే నష్టం పూడ్చుకోవడం కష్టం. కాబట్టి రైతుభరోసా వంటి పథకాల అమలులో సమయపాలన అత్యంత కీలకం. ప్రస్తుత జాప్యం వల్ల రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తున్నది. ఇక అత్యంత కీలకమైన రైతుభరోసా అంశం క్యాబినెట్ సమావేశంలో ప్రస్తావించకపోవడంపైనే అన్నదాతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో రైతు సంక్షేమంపై పలు హామీలు ఇచ్చిన అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుభరోసాను ఎలా ఎగవేద్దామా అనే ధోరణిలోనే ఆలోచిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ప్రధానంగా చర్చ జరుగుతున్నది. ఇప్పటికే రైతుభరోసా పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని చూస్తూ వస్తున్న అన్నదాతలు.. వ్యవసాయం కాలపరిమితి ఆధారిత రంగం. ఒకసారి సీజన్ మిస్ అయితే నష్టం పూడ్చుకోవడం కష్టం. కాబట్టి రైతుభరోసా వంటి పథకాల అమలులో సమయపాలన అత్యంత కీలకం. ఇప్పుడు అసలు పథకాన్ని ఎత్తేస్తారా ఏంటి అని ఆందోళన చెందుతున్నారు.


# విద్వేషానికి చోటివ్వరాదు



(పల్లె వెలుగు దినపత్రిక):

విద్యా కుసుమాలను వికసింపజేసే విశ్వవిద్యాలయాల్లో విద్వేష విషాన్ని చిమ్మేందుకు పరివార్ శక్తులు యత్నించడం దారుణం. విద్యాపరమైన శాస్త్ర, సాంకేతిక అంశాలతో మేధోమథనం జరగాల్సిన విద్యాలయంలో మత విద్వేషాలు వద్దన్నందుకు బుధవారంనాడు వర్శిటీతో ఏ మాత్రం సంబంధంలేని దాదాపు 50 మందికిపైగా మూకగా దూసుకువచ్చి భయోత్పాతం సృష్టించడం క్షంతవ్యం కాదు. చరిత్ర ప్రసిద్ధికెక్కిన ఆంధ్రా యూనివర్శిటీలో మతోన్మాద చర్యలను అడ్డుకోవాలని వైస్‌ఛాన్సలర్‌ను కోరేందుకు వెళ్తున్న విద్యార్థులపై దాడులకు పాల్పడడం విధ్వంసకర చర్య. కొద్ది రోజులుగా వర్శిటీతో సంబంధంలేని ఆర్ఎస్ఎస్‌కు చెందిన కొందరు ఎయులో ఒక పథకం ప్రకారం మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తుండగా ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ తదితర విద్యార్థి సంఘాలు ఎప్పటికప్పుడు నిరసనలు తెలుపుతున్నాయి. దాన్ని సహించలేని వర్సిటీతో సంబంధం లేని ఆర్ఎస్ఎస్ వ్యక్తులు తమను నిలదీసిన విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై భౌతికంగా దాడి చేయగా ఒక విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. దాడి అనంతరం అయినా చేసిన తప్పునకు లెంపలు వేసుకోవడం మాని 'అధికారంలో మేమే ఉన్నాం.. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు' అని ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారు నినాదాలు చేయడం బరితెగింపే! ఇంత జరుగుతున్నా ఎయు వైస్ ఛాన్సలర్, ఉన్నతాధికారులు మాటలకే పరిమితమయ్యారు తప్ప దాడులకు దిగిన గూండాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సబబు కాదు. క్యాంపస్‌లో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీస్తున్న అరాచక శక్తులపై తక్షణమే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలి. అందుకోసం విశ్వవిద్యాలయ యాజమాన్యం సిద్ధం కాకపోతే రాష్ట్రప్రభుత్వం అయినా స్పందించాలి. లేకపోతే విశ్వవిద్యాలయాల్లో మత విద్వేష వ్యాప్తికి టిడిపి, జనసేన కూడా పాల్పడుతున్నాయని రాష్ట్ర ప్రజలు భావించకతప్పదు. తనను తాను సెక్యులర్ పార్టీగా చెప్పుకొనే టిడిపి ప్రతిష్ట కోల్పోవలిసి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త! దేశంలోని విశ్వవిద్యాలయాలు, ఇతర ఉన్నత విద్యాలయాల్లో భావ ప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు పడుతున్నాయి. ప్రగతిశీల గొంతుకలు వినిపించేవారిపై నిర్బంధం కొనసాగుతోంది. అసమ్మతి, విమర్శతో సహా అర్థవంతమైన చర్చలకు కేంద్రాలుగా భాసిల్లవలసిన ఉన్నత విద్యా కేంద్రాలు నేడు మతతత్వ కార్యక్రమాలకు కేరాఫ్‌గా మారుతుండడం బాధాకరం. ఇటీవల ప్రముఖ నటుడు, సామాజికవేత్త నసీరుద్దీన్ షాకు ముంబయి విశ్వవిద్యాలయం పంపిన ఆహ్వానాన్ని చివరి క్షణంలో వెనక్కి తీసుకుంది. 'క్రిటికల్ ఫిలాసఫీ ఆఫ్ క్యాస్ట్ అండ్ రేస్' పేరిట ఇటీవల న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన సమావేశం తీవ్రమైన రాజకీయ ఒత్తిడిని, పాలనా యంత్రాంగం నుంచి అడ్డంకులను ఎదుర్కోవాల్సి వచ్చింది. సమావేశంలో కులం, జాతి గురించి ఎందుకు చర్చించాల్సి వచ్చిందో, దాని వెనుక ఉన్న ఉద్దేశమేమిటో తెలుసుకునేందుకు నిజ నిర్ధారణ కమిటీని సైతం ఏర్పాటు చేశారంటే భావ ప్రకటనా స్వేచ్ఛను ఎంతలా అదిమిపెడుతున్నారో బోధపడుతోంది. అదే విధంగా 'భూమి, ఆస్తి, ప్రజాస్వామ్య హక్కులు' పేరిట సెమినార్ సిరీస్‌కు హాజరు కావలసిన సామాజిక శాస్త్రవేత్త నందినీ సుందర్‌కు ఢిల్లీ యూనివర్సిటీ అనుమతి నిరాకరించింది. ఈ ఘటనలను గమనిస్తే విశ్వవిద్యాలయాల్లో సెన్సార్‌షిప్ అనేది ఏ విధంగా అమలవుతున్నదో అర్థమవుతుంది. వర్సిటీలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలకు 'జాతీయ', 'జాతి వ్యతిరేక' ప్రాజెక్టులుగా ముద్ర వేస్తున్నారు. కులం, లింగం, మైనారిటీ హక్కులు, జాతీయ వాదం, రాజ్య హింస వంటి అంశాలపై విమర్శనాత్మక దృక్పథాలను కలిగి ఉండడాన్ని 'జాతి వ్యతిరేక' లేదా 'రాజకీయ ప్రేరేపిత'మైనవిగా ఆరోపిస్తున్నారు. తద్వారా పాలక పక్షాల సిద్ధాంతాలు, భావజాలాలే దేశభక్తిపూరితమైనవిగా ప్రచారంలోకి తేవాలని యత్నిస్తున్నారు. భిన్నత్వంలో ఏకత్వం, పరమత సహనం వంటి ఈ దేశ లక్షణాలను దెబ్బతీసేందుకు పరివార్ శక్తులు సాగిస్తున్న కుయత్నాలను భారతీయులంతా ఐక్యంగా తిప్పిగొట్టాలి. విద్యాలయాలు ప్రజాస్వామిక, లౌకిక భావనలను పెంపొందించేవిగా ఉండాలేతప్ప విద్వేష వ్యాప్తికి చోటివ్వరాదు.

# హైదరాబాద్ పోలీసుల భారీ ఆపరేషన్




'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల్లో బ్యాంకు అధికారులు కూడా ఉన్నారు. 32 బఅందాలతో 16 రాష్ట్రాల్లో 10 రోజుల పాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. నిందితులపై దేశవ్యాప్తంగా 1,055 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటి వరకు వీరు పలు సైబర్ నేరాల్లో రూ.127 కోట్లకు పైగా మోసాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. వారి నుంచి రూ.36 లక్షల నగదుతో పాటు 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్‌కార్డులు, 152 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 234 డెబిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# ఉండవల్లిలో సందడి: కూటమి ప్రజాప్రతినిధులతో మంత్రి లోకేష్ 'ఆత్మీయ విందు'

పల్లె వెలుగు -డోన్

మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఏర్పాటు చేసిన 'ఆత్మీయ విందు' కార్యక్రమం అత్యంత వైభవంగా, కుటుంబ వేడుకను తలపించేలా సాగింది. నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని కూటమి ప్రజాప్రతినిధులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ విందుకు హాజరయ్యారు. కుటుంబ సమేతంగా హాజరైన డోన్ నేతలు. ఈ విందులో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మ దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రతి ఒక్కరినీ మంత్రి లోకేష్ వ్యక్తిగతంగా పేరుపేరునా పలకరిస్తూ, ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. రాజకీయాలకు అతీతంగా, ఒకే కుటుంబ సభ్యులంతా కలిస్తే ఎలా ఉంటుందో ఆ వాతావరణం అక్కడ నెలకొంది. మంగళగిరి పట్టుచీరల కానుక.. అభివృద్ధిపై సమీక్ష.. విందుకు హాజరైన ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులకు





మంత్రి లోకేష్ సాదరంగా మంగళగిరి పట్టుచీరలను బహుకరించి తన ఆత్మీయతను చాటుకున్నారు. కేవలం విందుకే పరిమితం కాకుండా, పాలనపై తనకున్న చిత్తశుద్ధిని లోకేష్ ఈ సందర్భంగా ప్రదర్శించారు. గతంలో ప్రజాప్రతినిధులు తన దృష్టికి తెచ్చిన ప్రాంతీయ సమస్యలు, వినతులపై సమగ్ర స్థితిగతుల నివేదికను మంత్రి వారికి అందజేశారు. ప్రతి విన్నపం ప్రస్తుతం ఏ దశలో ఉంది? నిధుల మంజూరు ప్రక్రియ ఎక్కడి వరకు వచ్చింది? అనే అంశాలను స్వయంగా వివరించారు."ఇది రాజకీయ కార్యక్రమంలా కాకుండా, మా ఇంట్లో జరిగిన వేడుకలా అనిపించింది. లోకేష్ చూపిన ఆప్యాయత, పాలనలో ఆయన చూపిస్తున్న పారదర్శకత మరువలేనివి." శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యే, డోన్.ప్రాంతీయ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ సాగిన ఈ ఆత్మీయ భేటీ కూటమి నేతల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమం కేవలం విందు మాత్రమే కాదు, క్షేత్రస్థాయి అభివృద్ధికి దిశానిర్దేశం చేసే వేదికగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# యూరియా బస్తాల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పర్టిలైజర్ యజమానులు





వంత పాడుతున్న మల్లంపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్

ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25

మల్లంపెల్లి మండలకేంద్రంలో యూరియా బస్తాలు పెద రైతులకు (చుట్టూ పక్కల గ్రామాల రైతులకి) ఇవ్వకుండా రైతు సేవ కేంద్రం కు సంబంధించిన గోదాం నుండి పెద్ద రైతులకు భూస్వాములకు ట్రాక్టర్ల లోడ్లు నింపి పంపిస్తూ అధిక ధరలకు విక్రయిస్తు ప్రైవేట్ పర్టిలైజర్ యజమానులు వారికి వంత పాడుతూ మండల వ్యవసాయ శాఖ అధికారి ఇష్టరాజ్యం గా వ్యవహరిస్తూన్నారని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) ములుగు జిల్లా కమిటీ సభ్యులు రత్నం. ప్రవీణ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో ఏవో వినయ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లంపల్లి మండల కేంద్రంలో ఉన్న లక్ష్మి ఫర్టిలైజర్ హకా (రైతు సేవ కేంద్రం) షాపు యజమాని గత వారం రోజుల నుండి పేద రైతులు పట్టా పాస్ బుక్ భూమి కాగితాలు పట్టుకొని రెండు మూడు యూరియా బస్తాలు కావాలని చెప్పులు అరిగేలా తిరిగినా గాని పట్టించుకోకుండా లేవు అని సమాధానం చెబుతూ ఆన్లైన్లో చేసుకోవాలి అంటూ బస్తాలు ఇవ్వకుండా దాచుకొని నిన్న రాత్రి 9 గంటల సమయంలో 350 పైగా యూరియా బస్తాలను రెండు ట్రాక్టర్లోర్లు నింపి అక్రమంగా భూస్వాములకు ఇవ్వడం జరిగింది ఒక పక్క పేద రైతులు ఒకటి రెండు కావాలని అడుగుతున్న ఇవ్వకుండా కృత్రిమ కొరత సృష్టించి ఆయా బస్తాలన్నింటినీ భూస్వాములకు అధిక రెట్లకు అమ్ముకుంటూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడం జరుగుతోంది ఆయా విషయమై మండల వ్యవసాయ శాఖ అధికారి తెలియజేయగా ఆ అధికారి కూడా ఫర్టిలైజర్ యజమానితో ఫోన్లో మాట్లాడి ఫలానా రైతులు నీ పైన ఫిర్యాదు చేస్తున్నారు అని ఫర్టిలైజర్ షాపు యజమానికి చెపుతూ ఆయనకు వత్తాసు పలకడం వల్ల ఆయా యజమాని ఎవరైతే రైతులు ఉన్నారో వారిని తిడుతూ దుర్భాషలాడుతూ వారి పై గొడవలకు పోతు మీకు పిండి బత్తాలు ఇవ్వము ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి అని హేళన చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం జరుగుతోంది మల్లంపల్లి మండల కేంద్రంలో ఉన్న ఈ ఫర్టిలైజర్ షాప్ కు అసలు యూరియా బస్తాలు బుకింగ్ షాప్ లిస్టులో ఈ షాప్ పేరు లేదు పర్మిషన్ లేదు అలాంటప్పుడు ఆయా ఫర్టిలైజర్ షాప్ లో ఎలా పిండి బస్తాలు అమ్మడం జరుగుతుంది ఆన్లైన్లో పిండి బస్తాలు బుకింగ్ చేసుకోవాలనుకున్నప్పుడు



మండల వ్యాప్తంగా ఒక రామచంద్రపూర్ ఫర్టిలైజర్ షాప్ మాత్రమే చూపించడం జరుగుతోంది అలాంటప్పుడు అక్కడ యూరియా కొరత చూపించడం జరిగింది కానీ ఆన్లైన్లో అసలు షాప్ పేరే నమోదు లేని ఫర్టిలైజర్ షాప్ గోదాం లో అన్ని వందల ఫర్టిలైజర్ యూరియా బస్తాలు ఎక్కడి నుండి వచ్చాయి వ్యవసాయశాఖ అధికారులు ఏం చేస్తున్నారు ఆయా విషయాల పైన మండల వ్యవసాయ శాఖ అధికారిని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా ఇష్టానుసారంగా మాట్లాడి సమాధానం చెప్పకుండా ఫోన్ కట్ చేయడం జరిగింది ఈ విధమైన అంశాలన్నింటిపైన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది ఎవరైతే యూరియా బస్తాల కొరత సృష్టించి భూస్వాములకు మాత్రమే వందలకు వందలు బస్తాలు ఇస్తున్నారో ఆయా లక్ష్మి ఫర్టిలైజర్ యజమానిపై చర్యలు తీసుకోవాలి షాపును మూసివేయాలి అలాగే ప్రైవేటు ఫర్టిలైజర్ యజమానులకు గతంలో కూడా ఇలానే వత్తాసు పలుకుతున్న మల్లంపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి గారి పైన కూడా చర్యలు తీసుకోవాలి సస్పెండ్ చేస్తేనే ప్రైవేట్ ఫర్టిలైజర్ ఆగడాలు తగ్గుతాయని అన్నారు . ఈ విధమైన యూరియా కొరత సృష్టించడం వల్ల చిన్న సన్న గారు రైతులందరూ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే జిల్లా వ్యాప్తంగా కూడా ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది చదువుకోలేని రైతులు పట్టా పాస్బుక్ లేని రైతులు చాలామంది ఉన్నారు అలాంటి వారందరికీ ఈ ఆన్లైన్ విధానం పెట్టడం వల్ల యూరియా బస్తాలు దొరకక బ్లాక్లో అధిక ధరలు చెల్లించి కొనుక్కోవలసిన పరిస్థితి ఇదే అదునుగా ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులు యూరియా బ్లాక్ దందాను నిర్వహిస్తూ అధిక ధరలు కు అమ్ముతూ పేద సన్నకారు రైతులను ఆర్థిక దోపిడీ చేస్తున్నారు ఈ తథంగామంతా జిల్లా వ్యవసాయ శాఖ అంతా చూస్తూనే నిమ్మకు నీరు ఎత్తినట్టుగా అలా ఉండిపోతా ఉన్నది ఇప్పటికే వివిధ మండలాలలో క్రాఫ్ రిజిస్ట్రేషన్ పంట నమోదు కు సంబంధించి మండల వ్యవసాయ శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ చేయాలి అలా రిజిస్ట్రేషన్ సరిగ్గా చెయ్యకపోవడం వల్ల రైతుల అనేక మంది ఈరోజు మండల వ్యవసాయ శాఖ అధికారుల వెంబడి తిరుగుతున్న వాళ్లు పట్టించుకోవడం లేదు ఇదే అదునుగా 1000 నుండి 2000 తీసుకొని క్రాఫ్ రిజిస్ట్రేషన్ (పంట నమోదు) చేస్తున్నారు ఆయా రిజిస్ట్రేషన్ పెట్టుకొని యూరియా బస్తాలు తీసుకోవాలని ఆలోచనతో ఈరోజు రైతులు ఉన్నారు ఈ విధంగా రైతుల అవసరాలను కూడా వ్యవసాయ శాఖ అధికారులు ఆసరా చేసుకొని రైతులను మరింత ఆర్థిక దోపిడీ చేస్తున్నారని వారు తెలియజేశారు వెంటనే జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్పందించి యూరియా దందాను అరికట్టాలి అలాగే రైతులకు అవసరం ఉన్నంత మేరకు యూరియా బస్తాలు పంపిణీ చేయాలి ప్రైవేటు ఫర్టిలైజర్ యజమానుల ఆగడాలను దందాను అరికట్టాలని వారి డిమాండ్ చేశారు లేనియెడల రైతులను ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తోకల రవి మరియు మల్లంపల్లి మండల పార్టీ నాయకులు జన్ను దేవేందర్ గణేష్ అశోక్ యాకయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీలపై ట్రంప్ దాడి ఎందుకు

(పల్లె వెలుగు దినపత్రిక):
ఆరోగ్య ఉత్పత్తులు. విద్యాశాఖను క్రమంగా తగ్గించి వేస్తానని ప్రకటించిన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విశ్వవిద్యాలయాల మీద దాడికి దిగాడు. హార్వర్డ్, కొలంబియాతో సహా ఏడు ప్రఖ్యాత సంస్థలకు వందల కోట్ల డాలర్ల మేర నిధుల కోతను ప్రకటించాడు. ఇంకా అనేక విద్యా కేంద్రాల జాబితాను రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఈ సంస్థలు వేలాది మంది సిబ్బందిని తొలగిస్తున్నాయి. ఈ చర్యను ప్రతిఘటిస్తామని హార్వర్డ్‌తో సహా అనేక సంస్థలు స్పష్టం చేశాయి. ప్రపంచ పోటీతత్వంలో అమెరికాకు ఎదురులేకుండా చేయటంలో సోపానాలు, ఉత్ప్రేరకాలుగా ఉన్న విద్యాసంస్థల మీద వేటు అంటే తాను కూర్చున్న చెట్టుకొమ్మనే నరికే మూర్ఖత్వం తప్ప మరొకటి కాదు. అనేక విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న పరిశోధనలు, వాటి ఫలితాలను ఆలంబనగా చేసుకొని బోస్టన్, ఆస్టిన్, సిలికాన్ వాలీ వంటి అనేక ప్రాంతాలు కొన్ని పరిశ్రమలు,సేవారంగాల్లో ఉపాధికి మారు పేరుగా నిలిచాయన్నది జగమెరిగిన సత్యం. అయితే ఆ ఫలితాలను కార్పొరేట్ సంస్థలే ఎక్కువగా సొమ్ము చేసుకున్నాయన్నది వేరే అంశం. పరిశోధనా రంగ అభివృద్ధికి అమెరికాలో కొన్ని ప్రయివేటు సంస్థలుగా పెద్ద మొత్తంలో వెచ్చిస్తున్నప్పటికీ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తున్నది. ఇప్పుడు ట్రంప్ వాటికి ఎసరు పెట్టాడు.అమెరికాను మరోసారి గొప్పదానిగా మారుస్తానని చెబుతున్న ట్రంప్‌కు మేధావుల నవకల్పనలు లేకుండా అది జరిగేది కాదన్న కనీస జ్ఞానం లేదు. వినాశనానికి కారణమైన అణుబాంబు, ఇతర మారణా యుధాలతో పాటు, మానవ కల్యాణానికి రూపకల్పన చేసిన వైద్య పరికరాలు, ఔషధాలు, బయోటెక్నాలజి వంటి ఇతర వాటిని రూపొందించింది కూడా పరిశోధకులే. మేథోశక్తి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే శక్తులను బట్టి అది దేనికి ఉపయోగపడుతుందన్నది చూడాలి. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో శాస్త్రవేత్తలను మారణాయుధాల తయారీకి అమెరికా పాలకవర్గం పెద్ద ఎత్తున సమీకరించింది. తర్వాత సోవియట్ ప్రయోగించిన స్పుత్నిక్‌ను చూసిన తర్వాత పోటీగా పెద్ద ఎత్తున పరిశోధనకు నిధులు కేటాయిం చింది.



ఇప్పుడు సాంకేతిక రంగంలో చైనా విసురుతున్న సవాలు గురించి ఒక వైపు ఆందోళన వెల్లడిస్తూనే పరిశోధనలను నిరుత్సాహపరిచే పిచ్చిపనిలా కనిపిస్తున్నప్పటికీ ట్రంప్ విద్యా రంగంపై ఎందుకు చేస్తున్నాడన్నది ఆసక్తి కలిగించే అంశం. గాజాలో ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండకు వ్యతిరేకంగా ఇటీవలి కాలంలో అనేక విశ్వవిద్యాలయాల విద్యార్థులు,బోధనా సిబ్బంది, పరిశోధకులు గళమెత్తారు. వాటికి నాయకత్వం వహించిన వారిలో విదేశాల నుంచి వచ్చి గ్రీన్ కార్డు పొందిన వారు కూడా ఉన్నారు. అలాంటి వారి మీద 1950దశకం నాటి కమ్యూనిస్టు వ్యతిరేక చట్టాల్లోని సెక్షన్ల కింద అరెస్టులు, దేశబహిష్కరణకు ట్రంప్ పూనుకున్నాడు. బాధితులుగా ఉన్న పాలస్తీనియన్లకు మద్దతు ప్రకటించటం అంటే యూదులను, అమెరికా విదేశాంగ విధానాన్ని వ్యతిరేకించటంగా చిత్రిస్తున్నాడు. విదేశాల నుంచి వచ్చి చదువుకొనే వారు అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనకూడదన్నాడు. ఇప్పుడు స్వదేశీయులు మీద కూడా దాడిని ఎక్కుపెట్టాడు.ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు ఉండి ఆర్థికంగా పెద్ద ఉత్పాదక కేంద్రాలుగా ఉన్న 44 కౌంటీలలో(మన జిల్లాల వంటివి) 40 చోట్ల ట్రంప్ మీద పోటీ చేసిన కమలాహారిస్‌కు మెజారిటీ వచ్చింది. దేశం మొత్తం మీద వచ్చిన ఓట్లలో 40శాతం వచ్చాయి, అదే ట్రంప్‌కు ఐదు చోట్ల మెజారిటీ రాగా ఓట్లు వచ్చింది కేవలం ఐదుశాతమే. ప్రతి చోటా ఒక ప్రఖ్యాత విశ్వవిద్యాలయం లేదా పరిశోధనా సంస్థ ఉంది.ట్రంప్‌కు ఆగ్రహం కలగటానికి ఇది కూడా ఒక ప్రధాన కారణంగా చెబుతున్నారు. తనకు ఓటు వేయనందుకు తీర్చుకొనే కక్ష యావత్ దేశానికి నష్టమని గ్రహించటం లేదు. అమెరికాలో 3,100 జిల్లాలు ఉండగా వాటిలో వంద చోట్ల అత్యధిక ఆర్థిక ఉత్పత్తి జరుగుతోంది.ముందే చెప్పినట్లు ఏదో ఒక ప్రధాన విద్యాకేంద్రం ఉన్న 44 జిల్లాలు దేశంలో 1.5శాతమే అయినప్పటికీ జాతీయ ఉత్పత్తిలో 35శాతం అందిస్తున్నాయి. అమెరికాలో డెమో క్రాట్లు, రిపబ్లికన్లు ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ ప్రఖ్యాత విద్యాసంస్థలు అనేక ఉద్యమాలకు పుట్టినిళ్లుగా మారు తున్నాయి.పాలకుల విధానాలను ఎండగట్టే మేథో కేంద్రాలుగా ఉన్నాయి.మన ఢిల్లీ జెఎన్‌యు వామపక్ష భావజాలం కేంద్రంగా ఉన్నట్లుగానే అమెరికాలో ప్రతి ఉన్నత విద్యాసంస్థలో అలాంటి వాతావారణమే ఉంటోందని, చైనా మద్దతు పొందుతు న్నారంటూ నిత్యం మితవాద శక్తులు దాడి చేస్తుంటాయి. వాటికి పెద్దన్నగా ఉన్న ట్రంప్ అలాంటి విద్యా కేం ద్రాలను దెబ్బతీయటం వెనుక తీర్చుకొనే కక్ష యావత్ దేశానికి నష్టమని గ్రహించటం లేదు. అమెరికాలో 3,100 జిల్లాలు ఉండగా వాటిలో వంద చోట్ల అత్యధిక ఆర్థిక ఉత్పత్తి జరుగుతోంది.ముందే చెప్పినట్లు ఏదో ఒక ప్రధాన విద్యాకేంద్రం ఉన్న 44 జిల్లాలు దేశంలో 1.5శాతమే అయినప్పటికీ జాతీయ ఉత్పత్తిలో 35శాతం అందిస్తున్నాయి. అమెరికాలో డెమో క్రాట్లు, రిపబ్లికన్లు ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ ప్రఖ్యాత విద్యాసంస్థలు అనేక ఉద్యమాలకు పుట్టినిళ్లుగా మారు తున్నాయి.పాలకుల విధానాలను ఎండగట్టే మేథో కేంద్రాలుగా ఉన్నాయి.మన ఢిల్లీ జెఎన్‌యు వామపక్ష భావజాలం కేంద్రంగా ఉన్నట్లుగానే అమెరికాలో ప్రతి ఉన్నత విద్యాసంస్థలో అలాంటి వాతావారణమే ఉంటోందని, చైనా మద్దతు పొందుతు న్నారంటూ నిత్యం మితవాద శక్తులు దాడి చేస్తుంటాయి. వాటికి పెద్దన్నగా ఉన్న ట్రంప్ అలాంటి విద్యా కేం ద్రాలను దెబ్బతీయటం వెనుక భావజాల కోణం కూడా ఉంది. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని తెలిసినప్పటికీ ఇలాంటి బాపతు పుడుతూ, ఇప్పుడు స్వదేశీయులు మీద కూడా దాడిని ఎక్కుపెట్టాడు.ప్రఖ్యాత గిడుతూనే ఉంటారు. భావజాల కోణం కూడా ఉంది. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని తెలిసినప్పటికీ ఇలాంటి బాపతు పుడుతూ, గిడుతూనే ఉంటారు.

# సామాజిక ప్రగతికి, భవిష్యత్తు బలహీనం

(పల్లె వెలుగు దినపత్రిక):
దేశ ప్రజల ఆర్థిక సామాజిక ప్రగతికి, ఒక జాతి అన్ని కోణాల్లోనూ అభివృద్ధి చెందడానికి విద్యతో పాటు వైద్య ఆరోగ్యరంగం కూడా ముఖ్యమని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. కానీ, మన దేశంలో ఈ అంశాలే అత్యంత నిర్లక్ష్యానికి గురవుతుండటం బాధాకరం. మన మానవ వనరుల పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో చెప్పడానికి ఇటీవల జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) వెల్లడించిన గణాంకాలే నిదర్శనం. ఐదేండ్లలోపు చిన్నారుల్లో 67 శాతం, 15 నుంచి 49 సంవత్సరాల మహిళల్లో 57 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారని వెల్లడించింది. ఈ లెక్కలు పదేండ్లపైన నిరాటంకంగా పాలిస్తున్న కేంద్రపాలకులకు చెంపపెట్టు లాంటిది. అయినా మన దేశాధినేతలు దేశం ప్రపంచ ఆర్థిక పటంలో వేగంగా ఎదుగుతోందని, ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని చెప్పుకోవడం మాత్రం సిగ్గుచేటు. పిల్లల్ని కనే వయసున్న మహిళల్లో రక్తహీనత గత పదేండ్లలో నాలుగు శాతం పెరిగిందని సర్వేలో వెల్లడైంది. తల్లి ఆరోగ్యం బలహీనమైతే కుటుంబ ఆరోగ్యం దెబ్బతింటుంది; గర్భిణీల్లో రక్తహీనత ఉంటే తక్కువ బరువుతో పుట్టే శిశువులు, శిశుమరణాలు పెరుగుతాయి. ఈ పరిస్థితి తరతరాలుగా కొనసాగుతూనే ఉంది. పేదరికం వల్ల సరైన పోషకాహారం లేకపోవడమూ సమస్య ను మరింత పెంచుతున్నాయి. చిన్నారి జీవితం లోనూ తొలి ఐదేండ్లు శారీరక, మానసిక, మేధో అభివృద్ధికి అత్యంత కీలక దశ. ఈ సమయంలో ఏదీ తగ్గినా తరచూ అనారోగ్యానికి గురవుతారు. దీని ప్రభావం పాఠశాల విద్య నుంచి భవిష్య త్తు ఉపాధి అవకాశాల దాకా ఉంటుంది. ఈ సమస్యను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, తాము అధికారంలోకి రాగానే అందరికీ తిండి, ఆరోగ్యం, వైద్యం, వైద్యం, కనీస మౌలిక సదుపాయాలు అందిస్తామని చెప్పినప్పటికీ, అదే బాటలో బీజేపీ కూడా నిర్లక్ష్యం చేస్తోందని గణాంకాలను బట్టే అర్థమవుతోంది. పదేండ్లు దాటినా ఇప్పటికీ రక్తహీనతతో బాధపడేవారు, చనిపోయే వారి సంఖ్య పెరుగుతోంది తప్ప తగ్గడంలేదు. 2019లో ఎనీమియా ముక్త్ భారత్ (ఎఎంబి) పేరిట ఓ కార్యక్రమాన్ని చేపట్టినాడ ఉపయోగం లేకపోగా, అమలే సరిగా లేదు. ప్రజా ఆరోగ్య వ్యవస్థపై పెట్టుబడులు తగినంతగా లేకుండా మాతా శిశు వులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని ఎన్ని ప్రకటనలు చేస్తే లాభం? ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడం, పప్పులు, నూనెలు, ప్రోటీన్ వనరులు అందుబాటులో ఉంచడం, అంగన్‌వాడీ సేవలను విస్తరించడం, ఆశా కార్యకర్తలను పెంచడం ప్రధానం. ఇంకా చెప్పాలంటే ఆరోగ్య రంగంపై ప్రభుత్వ వ్యయాన్ని గణనీయంగా పెంచడం వంటి నిర్మాణాత్మక చర్యలు చాలా అవసరం. ఇవి చేయకుండా రక్తహీనత ఎలా తగ్గుతుంది? పన్నెండేండ్లుగా అధికారంలో కొనసాగుతున్న బీజేపీ పాలనలో కార్పొరేట్ కేంద్రీకృత ఆర్థిక విధానాలు వేగవంతమయ్యాయి; భారీ మౌలికవసతుల ప్రాజెక్టులు, కార్పొరేట్ పన్ను రాయితీలు, ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణ జరుగుతోంది. కార్పొరేట్లకు ఉపయోగపడే విధానాలు తప్ప పేదలకు ప్రయోజనం చేకూర్చే సంక్షేమ పథకాలను పటిష్ఠం చేయడం లేదు. ప్రజల పోషకాహార భద్రత, ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను పూర్తిగా వదిలేసింది. ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రల సరఫరా నిరంతరాయంగా లేకపోవడం, గ్రామీణ ప్రాంతాల్లో పర్యవేక్షణ బలహీనంగా ఉండటం, అంగన్‌వాడీ వ్యవస్థకు బడ్జెట్‌లో నిధులు తగ్గించడం వంటివి తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ నిధులు తగ్గించి రాష్ట్రాలపై భారం మోపడం, మధ్యాహ్న భోజనం పథకాన్ని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ నిధులు తగ్గించడం వంటి అంశాలు మాతాశిశువుల్లో రక్తహీనతకు కారణమవుతున్నాయి. రక్తహీనతను తగ్గించడం అనేది కేవలం ఆరోగ్య సూచిక మెరుగుదల కాదు, అది దేశ మానవ మూలధనాన్ని బలోపేతం చేసే పెట్టుబడి. ఆర్థికంగా శక్తివంతమైన దేశం కావాలంటే ఆరోగ్యంగా, పోషకాహారంతో నిండిన భారత్ కావాలి. గణాంకాలు హెచ్చరికగా మారిన ఈ దశలో ప్రభుత్వం, సమాజం, కుటుంబాలు కలిసికట్టుగా కదలకపోతే అభివృద్ధి అంకెల్లో మాత్రమే కనిపిస్తుంది గానీ ప్రజల జీవితాల్లో ప్రతిఫలించదు. బియ్యం, గోధుమల పంపిణీతో మాత్రమే సమస్య పరిష్కారం కాదు, పప్పులు, కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషకాలను ప్రభుత్వాలు అందుబాటులో ఉంచాలి. ప్రజల ఆరోగ్యం, పోషకాహారం, గౌరవప్రద అంగన్‌వాడీ సేవలను విస్తరించడం, ఆశా కార్యకర్తలను పెంచడం ప్రధానం. ఇంకా చెప్పాలంటే ఆరోగ్య రంగంపై ప్రభుత్వ వ్యయాన్ని గణనీయంగా పెంచడం వంటి నిర్మాణాత్మక చర్యలు చాలా అవసరం. ఇవి చేయకుండా రక్తహీనత ఎలా తగ్గుతుంది? పన్నెండేండ్లుగా అధికారంలో కొనసాగుతున్న బీజేపీ పాలనలో కార్పొరేట్ కేంద్రీకృత ఆర్థిక విధానాలు వేగవంతమయ్యాయి; భారీ మౌలికవసతుల ప్రాజెక్టులు, కార్పొరేట్ పన్ను రాయితీలు, ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణ జరుగుతోంది. కార్పొరేట్లకు ఉపయోగపడే విధానాలు తప్ప పేదలకు ప్రయోజనం చేకూర్చే సంక్షేమ పథకాలను పటిష్ఠం చేయడం లేదు. ప్రజల పోషకాహార భద్రత, ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను పూర్తిగా వదిలేసింది. ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రల సరఫరా నిరంతరాయంగా లేకపోవడం, గ్రామీణ ప్రాంతాల్లో పర్యవేక్షణ బలహీనంగా ఉండటం, అంగన్‌వాడీ వ్యవస్థకు బడ్జెట్‌లో నిధులు తగ్గించడం వంటివి తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ నిధులు తగ్గించి రాష్ట్రాలపై భారం మోపడం, మధ్యాహ్న భోజనం పథకాన్ని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ నిధులు తగ్గించడం వంటి అంశాలు మాతాశిశువుల్లో రక్తహీనతకు కారణమవుతున్నాయి. రక్తహీనతను తగ్గించడం అనేది కేవలం ఆరోగ్య సూచిక మెరుగుదల కాదు, అది దేశ మానవ మూలధనాన్ని బలోపేతం చేసే పెట్టుబడి. ఆర్థికంగా శక్తివంతమైన దేశం కావాలంటే ఆరోగ్యంగా, పోషకాహారంతో నిండిన భారత్ కావాలి. గణాంకాలు హెచ్చరికగా మారిన ఈ దశలో ప్రభుత్వం, సమాజం, కుటుంబాలు కలిసికట్టుగా కదలకపోతే అభివృద్ధి అంకెల్లో మాత్రమే కనిపిస్తుంది గానీ ప్రజల జీవితాల్లో ప్రతిఫలించదు. బియ్యం, గోధుమల పంపిణీతో మాత్రమే సమస్య పరిష్కారం కాదు, పప్పులు, కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషకాలను ప్రభుత్వాలు అందుబాటులో ఉంచాలి. ప్రజల ఆరోగ్యం, పోషకాహారం, గౌరవప్రద జీవనోపాధి హక్కుగా స్థాపించబడినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం. 'అందరికీ ఆరోగ్యం' నినాదాన్ని సాకారం చేయాలంటే ఆరోగ్య వ్యవస్థను మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదిలేసే విధానాలను పాలకులు విడనాడాలి.

# జోలేలోనే దవాఖానకు తలలింపు

### వలస కూలీ అనారోగ్యం సహచరుల మానవతా స్పందన,
### 108 అంబులెన్స్ సేవల ద్వారా చికిత్స



ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25

ములుగు జిల్లా పరిధిలోని నూగూరు ప్రాంతం, వెంకటాపురం మండలంలో వలస కూలీల దుస్థితి మరోసారి వెలుగులోకి వచ్చింది. పని నిమిత్తం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి వచ్చిన ఓ వలస కూలీ తీవ్ర జ్వరంతో అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. సమీపంలో తగిన వైద్య సదుపాయాలు లేకపోవడంతో, అతని సహచర కూలీలు మానవతా దృక్పథంతో అతడిని సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఒక కర్రకు జోలకట్టి మోస్తూ మండల కేంద్రంలోని బస్ స్టేషన్ వరకు తీసుకువచ్చారు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి అత్యవసర వైద్య సేవల కోసం 108 అంబులెన్స్ సర్వీస్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని బాధితుడిని సమీపంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం అతనికి అవసరమైన వైద్య చికిత్స అందుతున్నట్లు సమాచారం.ఈ ఘటన వలస కూలీలు ఎదుర్కొంటున్న ప్రాథమిక వసతుల లోపాన్ని మరోసారి స్పష్టంగా చూపించింది. ముఖ్యంగా నివాస, ఆరోగ్య, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కొరత కారణంగా వలస కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలో పనిచేస్తున్న వలస కార్మికుల ఆరోగ్య పరిస్థితిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, తగిన వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, తక్షణ వైద్య సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కల్తీపాల ఘటనలో ఐదుగురి పరిస్థితి విషమం

### ఆసుపత్రిలోనే 15 మంది బాధితులు
### 315 మంది రక్త నమూనాల సేకరణ



తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనలో మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనలో 21 మంది బాధితులు కాగా వీరిలో ఇప్పటికే ఆరుగురు మృతి చెందారు. ఇందులో ఒక చిన్నారి కూడా ఉన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 15 మంది చికిత్స పొందుతున్నారు. ఇద్దరు వెంటిలెటర్‌పై, దయాల్సిస్‌లో ముగ్గురు, వెంటిలెటర్, దయాల్సిస్‌పై మరో ముగ్గురు, ఐసియులో ఏడుగురు చికిత్స పొందుతున్నారు. వీరిలో లాలాచెరువుకు చెందిన ఐదు నెలల చిన్నారి మల్లారెడ్డి రుహన్యరుద్రితార్వి, మనిహిల్స్ అపార్ట్‌మెంట్ వాసి కదలి కృష్ణారావు (64), దానవాయిపేటకు చెందిన రెండేళ్ల చిన్నారి డి.రితిక్, లాలాచెరువుకు చెందిన సేనాపతి రామలక్ష్మి (75), చౌడేశ్వర్‌నగర్‌కు చెందిన ఆర్.సూర్యావతి (62) పరిస్థితి విషమంగా ఉంది. వీరందరూ వెంటిలెటర్‌పైనే చికిత్స పొందుతున్నారు. నిందితుడు గణేష్ పాలు పోస్తున్న 110 కుటుంబాల్లో 315 మంది రక్త నమూనాలను సేకరించారు. వీరిలో 313 మంది రిపోర్టులు నార్మల్‌గా వచ్చాయని అధికారులు హెల్త్ బులిటెన్‌లో పేర్కొన్నారు. ఇద్దరికి అనూరియా లక్షణాలు ఉండటంతో డెల్టా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వీరి ఆరోగ్యం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. అలాగే బాధిత ప్రాంతాల్లో 14 బృందాలు ఇంటింటా సర్వే నిర్వహించాయి. 679 గృహాలను సందర్శించి 957 కుటుంబాలను సర్వే చేశాయి. వీరిలో ఎలాంటి అనుమానిత లక్షణాలు లేనట్టు అధికారులు తెలిపారు.

# గనుల రంగంలో ఉపాధి కల్పన

### -మంత్రి కొల్లు రవీంద్ర



సహజ వనరులను వెలికితీసి యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గనులు, భూగర్భ వనరులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. విజయవాడలోని ఓ హోటల్‌లో ఎపిఎండిసి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉత్పత్తిపై బుధవారం నిర్వహించిన వర్కుషాప్‌లో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి 'బీచ్ సాండ్ మినరల్స్' కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రంలో తీర ప్రాంతం వ్యూహాత్మక ఖనిజాల నిలయమన్నారు. రాష్ట్రాన్ని 'రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్'గా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. తయారీ హబ్‌గా రాష్ట్రం రూపాంతరం చెంది 'స్వర్ణాంధ్రప్రదేశ్' దిశగా అడుగులు వేస్తుందన్నారు. శ్రీకాకుళం నుంచి మచిలీపట్నం వరకు విస్తరించి ఉన్న విస్తారమైన తీరప్రాంతం ఖనిజ సంపదతో సమృద్ధిగా ఉందని వెల్లడించారు. కేవలం ఆదాయ వనరులు మాత్రమే కాకుండా క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, రక్షణ రంగాలకు వ్యూహాత్మక వనరులుగా మారాయని పేర్కొన్నారు. సహజ వనరులను వినియోగించి పరిశ్రమలు నెలకొల్పడంతో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.

# రైతుల కడుపు కొడతారా!



'అమ్మ పెట్టదు.. అడుక్కోనివ్వదు' అని ఓ పాత సామెత. ప్రస్తుతం దేశంలోని రైతుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న తీరుకు ఇది సరిగ్గా అతికినట్టుంది. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను అమ్మలా అక్కున చేర్చుకోవాల్సిన మోడీ సర్కార్ వారిపై కక్ష కట్టింది. పైగా ఆదుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వాలపై నియంతృత్వపు కొరడా ఝుళిపిస్తోంది. కేరళలోని వామపక్ష ప్రభుత్వం తమ రాష్ట్రంలోని వరి రైతులకు ఇస్తున్న బోనస్‌ను వెంటనే నిలిపి వేయాలంటూ కేంద్రం హుకూం జారీ చేసింది. పండిన పంటకు లాభాల వర్షం కురిపిస్తానంటూనే బీజేపీ సర్కార్ రైతుల సమస్యలను పూర్తిగా విస్మరించింది. కేంద్రం ఎలాగో పట్టించుకోవడం లేదు, కనీసం రాష్ట్ర ప్రభుత్వాలైనా రైతులకు అండగా నిలబడుతుంటే, అదీ భరించలేక పోతోంది. ఇలా ఉత్తర్వుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వాలపై నియంతృత్వంగా వ్యవహరిస్తూ రైతుల కడుపు కొడుతున్నది. వాస్తవానికి వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నంలో ఉంది కేంద్ర సర్కారు. ఆ కుట్రలో భాగంగానే గతంలో మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చింది. వీటికి వ్యతిరేకంగా రైతాంగం పెద్ద ఎత్తున తిరగబడింది. దిమ్మతిరిగిన మోడీ సర్కారు కాస్త వెనక్కు తగ్గింది. కనీస మద్దతు ధరల చట్టం చేస్తానని స్పష్టమైన హామీ కూడా ఇచ్చింది. కానీ దాన్ని ఎప్పుడో అటకెక్కించింది. రైతులను వ్యవసాయానికి దూరం చేసేందుకు కుట్రలు సాగిస్తోంది. ఏదో ఒక రూపంలో రైతులను ఇబ్బందులు పెట్టి 'ఇక మేము ఈ వ్యవసాయం చేయలేము బాబో' అనేట్టు చేయదల్చుకుంది. భారం భరించలేక రైతులు తప్పుకుంటే వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు గద్దలా కాచు కూర్చున్నది. ఇప్పటికే బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో విద్యుత్ చట్టంలో సవరణలు తీసుకొచ్చి వ్యవసాయ బోర్లకు స్మార్ట్‌మీటర్లు పెట్టింది. కరెంటు బిల్లుల రూపంలో రైతుల రక్తాన్ని జలగల్లా పట్టి పీడుస్తున్నది. మిగిలిన రాష్ట్రాలను కూడా భయపెట్టో, బుజ్జగించో తమ పంచన చేర్చుకోవాలని చూస్తున్నది. అయితే కొన్ని రాష్ట్రాల్లో బీజేపీ పప్పులుడకడం లేదు. ఇందులో కేరళ కొరకరాని కొయ్యగా మారింది.అదే కేంద్రానికి కడుపుమంటగా మారింది కాబోలు! బీజేపీ సర్కారు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, ముఖ్యంగా రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకించడంలో కేరళలోని వామపక్ష ప్రభుత్వం ఎప్పుడూ ఓ అడుగు ముందే ఉంటుంది. ఒకపక్క సాగు ఖర్చులు పెరిగిపో యాయి. మరో పక్క కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర చాలక రైతులు అప్పులపాలవు తున్నారు. అందుకే కేరళ ప్రభుత్వం రైతులకు బోనస్ అందిస్తూ అండగా నిలిచింది. దాంతో ఆ రాష్ట్రం మోడీ కంట్లో నలుసుగా మారింది. అందుకే ఉత్తర్వుల రూపంలో హెచ్చరికలు జారీ చేసింది. వెంటనే బోనస్ ఆపివేయకపోతే ధాన్యం కొనుగోలు చేసేదే లేదని బెదిరింపులకు పాల్పడింది. అయితే కేంద్రం తమపై ఎన్ని ఆంక్షలు పెట్టినా రైతులకు కనీస మద్దతు ధరతో పాటు బోనస్ కూడా కచ్చితంగా చెల్లించి తీరుతామని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం తేల్చిచెప్పింది. కేంద్రం కొనుగోలు చేయకపోతే సహకారం సంఘాల ద్వారా పైలట్ పద్ధతిలో ధాన్యం కొనుగోలు చేసుకోవాలని నిర్ణయించుకుంది. గతంలోనూ కేంద్రం పెట్టిన ఇలాంటి ఎన్నో ఆంక్షలను కేరళ తిప్పికొట్టింది. తన రాష్ట్ర ప్రజాప్రయోజనాలకే మద్దతిచ్చింది. ఇది కదా అసలైన ప్రజానుకూల ప్రభుత్వమంటే. తన అనుంగు మిత్రులైన కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయలు రాయితీలిస్తున్న మోడీకి, రైతులను ఆదుకుంటే మాత్రం మింగుడు పడడం లేదు. ఇప్పటికే రైతులకు బోనస్ ఇస్తున్న రాష్ట్రాలలో కేరళ, తెలంగాణతో పాటు ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. అలాగే గుజరాత్, రాజస్థాన్‌లో కూడా కొద్దో గొప్పో బోనస్ అందిస్తున్నారు. అయితే ఈ రాష్ట్రాల వారికి ఎవ్వరికీ అందని ఉత్తర్వులు కేవలం ఒక్క కేరళకు మాత్రమే ఎందుకు జారీ చేశారో ఆలోచిం చాల్సిన అవసరమైతే ఉంది. అంటే కేంద్ర సర్కారు ముందు బీజేపీయేతర రాష్ట్రాలనే టార్గెట్ చేసిందనేది ఇక్కడ స్పష్టం. త్వరలో తెలంగాణపై కూడా ఆంక్షలు విధించే ప్రమాదం లేకపోలేదు! అయితే కొన్ని రాష్ట్రాల్లో బీజేపీ పప్పులుడకడం లేదు. ఇందులో కేరళ కొరకరాని కొయ్యగా మారింది.అదే కేంద్రానికి కడుపుమంటగా మారింది కాబోలు! బీజేపీ సర్కారు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, ముఖ్యంగా రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకించడంలో కేరళలోని వామపక్ష ప్రభుత్వం ఎప్పుడూ ఓ అడుగు ముందే ఉంటుంది. ఒకపక్క సాగు ఖర్చులు పెరిగిపో యాయి. మరో పక్క కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర చాలక రైతులు అప్పులపాలవు తున్నారు. అందుకే కేరళ ప్రభుత్వం రైతులకు బోనస్ అందిస్తూ అండగా నిలిచింది. దాంతో ఆ రాష్ట్రం మోడీ కంట్లో నలుసుగా మారింది. అందుకే ఉత్తర్వుల రూపంలో హెచ్చరికలు జారీ చేసింది. వెంటనే బోనస్ ఆపివేయకపోతే ధాన్యం కొనుగోలు చేసేదే లేదని బెదిరింపులకు పాల్పడింది. అయితే కేంద్రం తమపై ఎన్ని ఆంక్షలు పెట్టినా రైతులకు కనీస మద్దతు ధరతో పాటు బోనస్ కూడా కచ్చితంగా చెల్లించి తీరుతామని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం తేల్చిచెప్పింది. కేంద్రం కొనుగోలు చేయకపోతే సహకారం సంఘాల ద్వారా పైలట్ పద్ధతిలో ధాన్యం కొనుగోలు చేసుకోవాలని నిర్ణయించుకుంది. సామాన్యులకు అండగా నిలబడుతున్న రాష్ట్ర ప్రభుత్వా లపై ఆంక్షలు పెట్టేందుకు, ప్రశ్నలను కట్టడి చేసేందుకు మోడీ సర్కారు రోజురోజుకూ బరితెగిస్తోంది. ఇందులో కేరళ రాష్ట్రంపై ఆంక్షలు ఒకటైతే, పీఎం కేర్స్‌ను పార్లమెంటులో ప్రశ్నించే హక్కు లేదంటూ లోక్‌సభ సచివాలయానికి ఉత్తర్వులు జారీ చేయడం మరో దారుణం. అంటే మోడీ సారథ్యంలో నడిచే సహాయ నిధుల వివరాలను ఎవరూ ప్రశ్నించడానికి వీలు లేదని అల్టిమేట్ ఇచ్చింది. కేంద్రం అనుసరిస్తున్న ఈ నియంతృత్వ పోకడలు ఇలాగే కొనసాగితే దేశం మరింత ప్రమాదంలోకి నెట్టివేయబడటం ఖాయం. కనుక ఈ రకమైన చర్యలను ప్రజామద్దతుతో ఎదుర్కోవాలి.

# ఎ.యు : విద్యార్థుల చదువులకా ఆర్ఎస్ఎస్ శాఖలకా

పల్లె వెలుగు

గత కొన్ని రోజులుగా విద్యార్థులపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) శక్తులు సాగిస్తున్న దాడులు, అరాచకాలతో ఆంధ్రా యూనివర్సిటీ (ఎ.యు) అట్టుడుకుతున్నది. ఘర్షణ తప్పని చెప్పిన ఆచార్యులు, అధికారులు, సెక్యూరిటీ సిబ్బందిపై కూడా ఆర్.ఎస్.ఎస్ మూకలు దాడులకు తెగబడ్డాయి. మత విద్వేషాలు రెచ్చగొట్టి, విద్యాలయ ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీశాయి. ఆర్.ఎస్.ఎస్ కుట్రలపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎబివిపి విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణగా చిత్రీకరించ ప్రయత్నిస్తోంది. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఏకంగా ఆర్.ఎస్.ఎస్ శాఖపై కమ్యూనిస్టులు దాడి చేశారనే తప్పుడు ప్రచారాన్ని అల్లారు. వాస్తవంగా ఎ.యు లో ఏం జరుగుతున్నది? విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవుతున్న సమయం ఇది. యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు కూడా జరుగుతున్న వేళ. ఇటీవల ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌లు ఎ.యు లోకి అక్రమంగా జొరబడిడ.యూనివర్సిటీ నిబంధనలను ధిక్కరించి మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టే కార్యకలాపాలు ప్రారంభించారు. వీరు యూనివర్సిటీకి చెందిన వారు కాదు. జాతీయ జెండాలు ఎగరాల్సిన యూనివర్సిటీలో దౌర్జన్యంగా కాషాయ జెండాలు కట్టారు. ప్రతి రోజూ యూనివర్సిటీ విద్యార్థులు ఆడుకునే క్రీడా మైదానాన్ని వారు దౌర్జన్యంగా ఆక్రమించారు. కాషాయ జెండాలు పాతారు. కర్రలతో కవాతులు, మత ఘర్షణలు ప్రేరేపించే నినాదాలతో మత క్రతువులు ప్రారంభించారు. భీకరమైన అరుపులు, కేకలతో బాస్కెట్‌బాల్ గ్రౌండ్‌లో విద్యార్థుల ఆటలకు తీవ్ర అంతరాయం కల్గించారు. విద్యార్థి నాయకులపై దాడికి పాల్పడటమేగాకడ సిబ్బందిపైనా దౌర్జన్యానికి దిగారు. ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, దళిత విద్యార్థి సంఘాల జెండా స్తంభాలను ధ్వంసం చేశారు. అంతేగాక, విద్యార్థులపై అసభ్యకరమైన ట్రోలింగ్‌కు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీలు విద్యార్థుల చదువులకా? ఆర్ఎస్ఎస్ శాఖలు నిర్వహించుకోడానికా? అనే ప్రశ్న ముందుకొచ్చింది. విద్యా సంస్థల్లో ఆర్.ఎస్.ఎస్ నిర్వహించే మతోన్మాద కార్యకలాపాలకు నిబంధనల ప్రకారం అసలు స్థానం ఉందా? విద్యా సంస్థల్లో ఆర్.ఎస్.ఎస్ శాఖలకు అనుమతులు ఇవ్వాలా? అనేవి కూడా ముందుకొచ్చాయి. యూనివర్సిటీలో తమకు మతపరమైన కార్యక్రమాలు నిర్వహించుకునే హక్కుందని ఆర్.ఎస్.ఎస్ బుకాయిస్తున్నది. గత 30 ఏళ్ల నుండి శాఖ ఆధ్వర్యంలో మత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామంటూ ఎదురు తిరుగుతున్నారు. మొన్న ఘర్షణలో బాస్కెట్‌బాల్ గ్రౌండ్ నుండి వారిని వెంటనే వెళ్ళిపొమ్మన్నందుకు ఏకంగా యూనివర్సిటీ ఉన్నతాధికారిపై తిరగబడ్డారు. "నీవెవడివిరాడమేం ప్రార్థన చేసుకునే గ్రౌండ్‌లోకి చెప్పులతో వచ్చావ్? ఈ గ్రౌండ్ మాది, ఇక్కడ నుండి వెళ్ళకపోతే నిన్ను చెప్పుతో కొడతాం" అని ఇష్టారీతిన మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో మేం నడుపుతున్న ప్రభుత్వాలే ఉన్నాయి. యూనివర్సిటీలో మా ఇష్టమొచ్చిన కార్యక్రమాలు నిర్వహించుకుంటాం అంటున్నారు. పైగా తమను ప్రశ్నించిన, అడ్డొచ్చిన వారిని చంపేస్తామని బెదిరిస్తున్నారు. వాస్తవంగా ఎన్నడూ ఆర్.ఎస్.ఎస్ మత కార్యకలాపాలకు యూనివర్సిటీలో చోటే లేదు. ఆర్.ఎస్.ఎస్ కే కాదు, ఇతర మత సంస్థలకు కూడా ప్రవేశం ఇవ్వలేదు. యూనివర్శిటీ నిబంధనలు ఏం తెలియజేస్తున్నాయి? భారత రాజ్యాంగం మన విద్యా సంస్థలను లౌకిక కేంద్రాలుగా పేర్కొన్నది. ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసి ఆ తరువాత భారత ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా 15 ఏళ్లపాటు దేశానికి సేవలందించిన డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ కమిషన్ గాని, 1953లో స్థాపించిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి) గాని విద్యా సంస్థల్లో ఎలాంటి మత కార్యక్రమాలకు తావుండకూడదని నిబంధనలు రూపొందించి అమలులో పెట్టారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన కొఠారీ కమిషన్, మొదలియార్ కమిషన్‌లు కూడా విద్యాసంస్థలు మత సామరస్యం, లౌకికతత్వ కేంద్రాలుగా ఉండాలి తప్ప మతపరమైన కార్యక్రమాలకు చోటుండకూడదని చెప్పాయి. తాజాగా గత జనవరిలో యుజిసి విడుదల చేసిన సమానత్వ నిబంధనలు-2026లో కూడా కుల, మత, వర్ణ, లింగ, ప్రాంత, వైకల్యం వంటి వాటిపై వివక్షతాపూరిత చర్యలకు, వాటిని ప్రేరేపించటంగాని ఏ వ్యక్తి, ఏ సంస్థ కూడా చేయకూడదని వాటిని నిషేధించింది. వీటిని ఆర్ఎస్ఎస్, బిజెపి, ఎబివిపి, సంఘ్ పరివార్ ఖాతరు చేయడం లేదు. ఆర్ఎస్ఎస్ ఎన్నో ఏళ్లుగా ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగుల్లో తన శాఖలను ఏర్పాటు చేయటానికి తీవ్ర ప్రయత్నం చేస్తూవస్తున్నది. కాని అటువైపు నుండి ఆకర్షణ, మద్దతు లేకపోవడంతో ఇప్పటిదాకా ఎటువంటి శాఖలను ఆది ఏర్పాటు చేయలేక పోయింది. ఇప్పుడు రాష్ట్రంలో వచ్చిన రాజకీయ పరిణామాల్లో తెలుగుదేశం-జనసేన ప్రభుత్వ కూటమిలోకి బిజెపి చేరడంతో ఆర్ఎస్ఎస్ అడ్డూఅదుపు లేకుండా అరాచకాలు సాగిస్తున్నది. తన నగ రూపాన్ని బయట పెడుతున్నది. తమ ప్రభావం ఉన్న వారిని వైస్ ఛాన్సలర్లుగా, ఉన్నతాధికారులుగా నియమించుకుని యూనివర్సిటీల్లోకి అక్రమంగా జొరబడి ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలు ప్రారంభిస్తున్నది. ఇతర మతాలపై వ్యతిరేక ప్రచారానికి ఒడిగడుతున్నది. ఈ మతోన్మాద చర్యలను క్యాంపస్‌లలో సాధారణ విద్యార్థులెవ్వరూ (అత్యధికులు హిందువులు) అంగీకరించడం లేదు. ఎదురు ప్రశ్నిస్తున్నారు. నిలదీస్తున్నారు. ఈ వ్యతిరేకతను ఆర్ఎస్ఎస్ జీర్ణించుకోలేక పోతున్నది. దాని అంగాలైన బిజెపి, ఎబివిపి లను రంగంలోకి దింపి విద్యార్థులపై భౌతిక దాడులకు తెగబడుతున్నది. వీరి అరాచకాలపై చర్యలు తీసుకోకుండా, వీరి దౌర్జన్యాలను వ్యతిరేకించే విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులపై అక్రమ కేసులు బనాయించేలా పోలీస్ అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు. చివరికి వారిపై కూడా చేయి చేసుకుంటున్నా చర్యలు తీసుకోవడం లేదంటేడపోలీసు, యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్‌ను ఆర్ఎస్ఎస్ ఏ స్థాయిలో నియంత్రిస్తున్నదో అర్థం చేసుకోవచ్చు. నేడు రాష్ట్ర యూనివర్సిటీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వంటి బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే ఎక్కువగా వున్నారు. డబ్బున్న అగ్రకులాల



వారు ప్రైవేట్ విద్యాసంస్థలకు వెళ్ళిపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు ఉన్నత విద్యా రంగానికి సరిపడా నిధులు కేటాయించక పోవడంతో యూనివర్సిటీలు కునారిల్లుతున్నాయి. ఆచార్యులు లేక గెస్ట్ ఫ్యాకల్టీలతో కాలం గడుపుతున్నాయి. వీరికి కూడా యుజిసి నిబంధనల ప్రకారం జీతాలు చెల్లించడంలేదు. పరిశోధనలు మూలన పడ్డాయి. అరకొర స్కాలర్ షిప్పులు, భరించలేని మెస్ బిల్లులు, భారీ ఫీజులు చెల్లించుకోలేక రాత్రుళ్లు విద్యార్థులు పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేయాల్సి వస్తున్నది. విద్యార్థులు ఇన్ని సమస్యలతో సతమతమవుతుంటే అధికార కండబలంతో, అక్రమ డబ్బుతో ఇప్పుడు చాతుర్వర్ణ మనువాద సిద్ధాంతాన్ని సమాజంలో తిరిగి ఘనీభవింపచేసేందుకు ప్రయత్నిస్తు న్నారు. అట్టడుగు సామాజిక విద్యార్థుల చదువులు సాగకుండా మత విద్వేషాలు రగిలిస్తున్నారు. ఈ అరాచకాలన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రికి, విద్యా శాఖామంత్రికి ఎప్పటికప్పుడు తెలిసినప్పటికి కఠిన చర్యలు తీసుకోకుండా అవకాశవాదంగా వ్యవహరిస్తున్నారు. బిజెపితో ఈ లొంగుబాటు విద్యార్థులకు, ఉన్నత విద్యా సంస్థల ప్రతిష్టకు తీవ్ర హాని చేస్తోంది. రాష్ట్రాన్ని మతోన్మాద అగ్నిగుండంగా మారుస్తుంది. చివరికి సెక్యులర్ పార్టీగా చెప్పుకునే తెలుగుదేశం మనుగడకే ముప్పు తెస్తుంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆర్ఎస్ఎస్ శక్తుల మత విద్వేష చర్యలను అరికట్టాలి.దతొలగించటం సాధ్యమవుతున్నది. క్యాన్సర్ కణితి 3-5 సెం.మీ. వరకూ ఉంటే ఆర్ఎఫ్ఏ, టీఏసీఈ లాంటి సర్జరీయేతర చికిత్స చేస్తారు. వీరిలో 90 శాతం మంది కోలుకుంటారు. అయితే వీరికి రెండు, మూడేండ్లలో మళ్లీ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్ల క్రమం తప్పకుండా డాక్టర్‌కు చూపించుకుంటూ ఉండాలి. అవసరమైనపుడు ఆ చికిత్సలను కొనసాగించి క్యాన్సర్ కణితులను అదుపుచేస్తారు. 'బి' నుంచి తరువాతి స్థాయికి మారుతున్న స్థితిలో వచ్చిన వారికి, 'సి' చైల్డ్ స్థాయి పూర్తిగా ముదరని దశలో వచ్చిన వారికి కాలేయ మార్పిడి చేసి రక్షించవచ్చు. ఇటువంటి కేసులలో కాలేయ మార్పిడి సర్జరీలు 95 శాతం దాకా విజయవంతం అవుతున్నాయి. కాలేయ మార్పిడి.. ఇటీవలి సంవత్సరాలలో కాలేయ వ్యాధుల చికిత్స అత్యాధునికతను సంతరించుకుంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శక్తిమంతమైన మందులు, కచ్చితమైన శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ విజయవంతం అవుతుండటంతో కాలేయ వ్యాధుల నుంచి బయటపడగలం అన్న నమ్మకం కలిగిస్తున్నాయి. రక్తం గ్రూపు కలిసిన కుటుంబ సభ్యులు, సమీప బంధువులు తమ ఆప్తులను రక్షించుకునేందుకు

# ఈ ఏడాదే భోగాపురం విమానాశ్రయ వాణిజ్య సేవలు

**పోర్టులు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేస్తాం**

పల్లె వెలుగు

శాసమండలిలో మంత్రి జనార్ధన్ రెడ్డి అల్లూరి సీతారామరాజు (భోగాపురం) అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి పనులు 95 శాతం పూర్తయ్యాయని మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో భోగాపురం ఎయిర్‌పోర్టుపై సభ్యులు పివివి సూర్యనారాయణ రాజు, వరుదు కళ్యాణి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. 2026 మధ్య నాటికి పూర్తి స్థాయి వాణిజ్య సేవలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ ఎయిర్ పోర్టు శంకుస్థాపనకు ముందే అవసరమైన అనుమతులు తీసుకున్నామన్నారు. తుమాటి మాధవరావు, వరుదు కళ్యాణి, మొండితోక



అరుణకుమార్ అడిగిన మరో ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. రాష్ట్రంలోని పోర్టుల ప్రయివేటీకరణ అంశంపై ప్రభుత్వం వద్ద ఎటువంటి ప్రతిపాదన లేదన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మచిలీపట్నం, మూలపేట, రామాయపట్నం, కాకినాడ సెజ్-4 పోర్టులు, ఉప్పాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్లు సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. ఆయా ప్రాజెక్టులకు గత, ప్రస్తుత ప్రభుత్వాల కాలంలో చేసిన ఖర్చు, పురోగతి వివరాలను వెల్లడించారు. కోనసీమ జిల్లాల్లో గ్యాస్ లీకేజీ ఘటనలను పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని సభ్యులు నాగబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి జనార్ధన్ సమాధానం ఇచ్చారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com